Follow: @ANNTELUGU
ANN తెలుగు
14-03-2025
# మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 102 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



ధృవీకరణ పత్రం అందుకుంటున్న అద్దంకి దయాకర్

## తెలుగు రాష్ట్రాల్లో ఏకగ్రీవమైన.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐకి చెందిన ఐదుగురు అభ్యర్థులూ ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కాగా, ఎమ్మెల్సీల నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో ముగిసింది. ఈ ఎన్నికలకు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్లు వేశారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పొత్తులో భాగంగా టీడీపీ తరఫున బీటీ నాయుడు, బీద రవిచంద్ర, కావలి గ్రీష్మ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే జనసేన తరఫున నాగేంద్రబాబు, బీజేపీ తరఫున సోము వీర్రాజు నామినేషన్ వేశారు. కాగా, వీరంతా ఏకగ్రీవం అయ్యారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణి ప్రకటించారు. అలాగే ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

### టాప్ న్యూస్

#### అధికారుల అలసత్వం వల్లే సర్కారుకు చెడ్డపేరు


- కింది నుండి పైస్థాయి వరకు జాడ్యం
- పని చేయకపోతే ప్రభుత్వం నుండి సీరియస్ చర్యలు తప్పవు
- భగ్గుమన్న పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో విజయశాంతి పాత్ర



03

#### నాకు మంత్రి పదవి వస్తే వారికే లాభం


- కానీ ఎప్పుడొస్తుందో చెప్పలేను
- భువనగిరి ఎంపీ సీటు గెలుపు కోసం నిద్రాహారాలు మాని పనిచేశా
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



02

#### కేసీఆర్ అసెంబ్లీకి వచ్చింది మస్టర్ కోసమే

- సభ పట్ల కనీస గౌరవం లేని నాయకులను తయారు చేసిన పార్టీ బీఆర్ఎస్
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి సంచలన వ్యాఖ్యలు



02



## 15 నుంచి ఒంటి పూట బడులు

**ఉదయం గం. 8 నుంచి మధ్యాహ్నం గం.12.30 వరకు తరగతులు**

**మహా :** వేసవి తీవ్రత నేపథ్యంలో పాఠశాలలకు ఒంటి పూట బడులు ప్రకటించారు. ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు అమలు కానున్నాయి.

మిగతా 2లో



## హైడ్రా తీరుపై భగ్గుమన్న జడ్చర్ల ఎమ్మెల్యే

- ఫిర్యాదు చేస్తే రిసిప్ట్ ఇవ్వడం లేదు
- అసెంబ్లీలో ప్రస్తావిస్తా
- మీడియాతో చిట్ చాట్

మిగతా 2లో



## రాష్ట్ర ప్రజలకు సీఎం హోలి శుభాకాంక్షలు

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని , ఈ హోలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.





# దళిత స్పీకర్‌కు అవమానం

## సభ నుండి జగదీష్ రెడ్డి సస్పెన్షన్

### కాంగ్రెస్ సభ్యుల నిరసన.. బహిష్కరణకు పట్టు

### సభ్యత్వం రద్దు చేయాలని సీతక్క ప్రతిపాదన

### శాసన వ్యవస్థను అవమానించడం దారుణం ఉత్తమ్ కుమార్ రెడ్డి

### సస్పెన్షన్ వేటువేయాలని శ్రీధర్ బాబు ప్రతిపాదన.. స్పీకర్ ఆమోదం

### ట్యాంక్ బండ్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

**హైదరాబాద్, మహా:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలంగాణ శాసన సభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు సభ అందరిదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ రెడ్డి వ్యాఖ్యలపై శాసనసభలో హాట్ డిస్కషన్ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్ పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శనీయ నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సెషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

#### సభ్యుడి బాష అవమానకరం - మంత్రి సీతక్క

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జగదీష్ రెడ్డి మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

#### ఈ సభ మీ సొంతం కాదు

**స్పీకర్ పై జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు**

జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సభ అందరిదని, సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని అన్నారు. తమ అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారని తెలిపారు. ఈ సభ మీ సొంతం కాదని వ్యాఖ్యలు చేశారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం రేగింది. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. దీనిపై శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్ళారు.


# ఏప్రిల్‌లో భారత్ సమ్మిట్

## తెలంగాణలో నిర్వహించే సమ్మిట్‌కు బరాక్ ఒబామా హాజరయ్యే అవకాశం

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి.. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉంది

### తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శ

### మెట్రో రైలు హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్



**మహా :** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో మూడు రోజుల పాటు నిర్మహించే ఈ సమ్మిట్‌కు అరవై దేశాల నుండి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. విదేశాంగ శాఖ అనుమతుల కోసం కేంద్ర మంత్రి జైశంకర్‌ను కలవనున్నట్లు చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగే చర్చకు ఆయన హాజరు కావాలని వ్యాఖ్యానించారు.

మిగతా 2లో

# తెలంగాణ ఉద్యమకారులపై బీజేపీ కుట్ర

## వ్యతిరేక శక్తులను మళ్లీ దించబోతోంది

### నాకు ఎమ్మెల్సీ ఇస్తే ఎందుకు మీకు అక్కసు?

### ఎమ్మెల్సీగా మీ బండారం బయటపెడతానని భయమా?

### నేను గట్స్ ఉన్న మహిళను.. నన్ను హింసపెట్టి కేసీఆర్ పార్టీ విలీనం చేయించుకున్నారు

### కేసీఆర్ ను వదిలి పెట్టే ప్రసక్తే లేదు.. కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఫైర్

**మహా, హైదరాబాద్:** తెలంగాణ వ్యతిరేక శక్తులను మళ్లీ బీజేపీ దింపబోతుందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికలకు ఆపరేషన్ స్టార్ట్ చేసింది.అందుకే తెలంగాణ ఉద్యమకారులపై కుట్ర చేస్తుందంటూ ఆమె ఆరోపణలు గుప్పించారు. ''నాకు ఎమ్మెల్సీ ఇస్తే ఎందుకు అక్కసు. నేను తెలంగాణ కోసం ఆస్తులు అమ్మాను'' అంటూ ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ నా పార్టీని విలీనం చేయాలని రిక్వెస్ట్ చేస్తే.. విలీనం చేసా.. నన్ను విమర్శించిన వారిని ఎవరినీ వదిలిపెట్టాను.

మిగతా 2లో





03

## డీలిమిటేషన్‌పై దక్షిణాది పోరు

### తేడాలొస్తే సౌత్ కంట్రీ

ఉత్తరాది పెత్తనంపై పోరులో తగ్గేదెలే.. స్టాలిన్ సారధ్యంలో బిగ్ స్టెప్

సౌత్ వర్సెస్ నార్త్ గా మారుతున్న పోరు

ఆదాయంలో సౌత్ టాప్.. దేశానికి అత్యధిక ఆదాయం ఇక్కడే

పాలనలో అత్యల్ప భాగస్వామ్యం.. అసమానతల రాజ్యం



## సీతారామతో ఖమ్మంలో జలవిప్లవం

**8 లక్షల ఎకరాలకు సాగునీరు - భవిష్యత్తుకు బంగారు బాట**

రైతులకు అక్షయపాత్ర - 25 లక్షల మందికి రూ.21 వేల కోట్లు రుణమాఫీ

రూ.10 వేల కోట్లతో రైతు బంధు – అహర్నిశ సేవలో ప్రభుత్వం

టన్నెల్ లోపల ట్రాక్టర్ నడిపిన మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం

03

02

## సస్పెన్షన్‌కు నిరసనగా.. ట్యాంక్ బండ్‌పై బీఆర్ఎస్ ధర్నా



# దళిత స్పీకర్‌కు అవమానం

(మొదటి పేజీ తరువాయి)

జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్నిసార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్ ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు.

**ఆనాడు కోమటిరెడ్డి, సంపత్ లను బహిష్కరించారు**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.

**చీఫ్ మార్షల్‌తో వాగ్వాదం..**

అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ట్యాంక్ బండ్ వద్దకు వెళ్ళి నిరసన తెలిపారు.

### తప్పులేదు

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదని అన్నారు. అసెంబ్లీ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదని అన్నారు.**

# ఏప్రిల్‌లో భారత్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగాన్ని 8.8 శాతం నుండి 6.1 శాతానికి తగ్గించామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చామని అన్నారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందని రేవంత్ రెడ్డి అన్నారు.

**నేనెవరో తెలియకుండానే ముఖ్యమంత్రిగా చేశారా?**

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని ఆయన చెప్పారు వారితో ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని ముఖ్యమంత్రి తెలిపారు. నేను ఎవరో తెలియకుండా తనను పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనని పేర్కొన్నారు.

**తమిళనాడు కంటే ముందే మన వద్ద సమావేశం**

లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనేది దక్షిణాదికి సీట్ల విషయంలో నష్టం చేసేదని అన్నారు. ఈ అంశంపై అఖిల పక్ష సమావేశానికి మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసినట్లు చెప్పారు. తమిళనాడులో సమావేశం కంటే ముందే మన రాష్ట్రంలో అఖిల పక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయ సేకరణ తర్వాతే డీఎంకే సమావేశంపై తమ వైఖరి చెబుతామని అన్నారు.

**తెలంగాణకు రావాల్సిన వాటిని కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదు**

రాష్ట్రానికి సంబంధించిన అంశాలు సాధించుకు రావాలని తాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు ఇచ్చిన హామీల గురించి అడుగుతున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, కేంద్ర ప్రాజెక్టులు ఇవ్వాలని అడుగుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.



**మెట్రో హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్**

మెట్రోకు కేంద్ర మంత్రివర్గం అనుమతిస్తే పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ గేమ్ ఛేంజర్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో తమిళనాడులో మెట్రో ప్రకటనలో నిర్మలా సీతారామన్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్ పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రాని వారికి అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని, అందుకే పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల కాలంలో ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని ఆరోపించారు.



## నాకు మంత్రి పదవి వస్తే వారికే లాభం

- **కానీ ఎప్పుడొస్తుందో చెప్పలేను**
- **భువనగిరి ఎంపీ సీటు గెలుపు కోసం నిద్రాహారాలు మాని పనిచేశా**
- **కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్, మహా:** తనకు మంత్రి పదవి వస్తే పార్టీకి, తెలంగాణ ప్రజలకే లాభమని, కానీ ఆ పదవి ఎప్పుడు వస్తుందో చెప్పలేనని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, భువనగిరి ఎంపీ స్థానం కోసం నిద్రాహారాలు మానుకొని కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించానని ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయడంపై కూడా రాజగోపాల్ రెడ్డి స్పందించారు. జగదీశ్ రెడ్డి స్పీకర్ చైర్‌ను ప్రశ్నించడం సరికాదని అన్నారు. స్పీకర్ కుర్చీని ఎవరూ ప్రశ్నించలేరని ఆయన అన్నారు. అసెంబ్లీలో జగదీశ్ రెడ్డి అతిగా ప్రవర్తించారని, స్పీకర్ కుర్చీని అవమానించినందుకే ఆయనపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తాము ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. కానీ తప్పు చేస్తే వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు.

## సస్పెన్షన్‌తోనే సరికాదు..
## ఎథిక్స్ కమిటీకి జగదీష్ రెడ్డి అంశం

### సభ్యత్వరద్దు దిశగా స్కెచ్

**హైదరాబాద్, మహా:** అసెంబ్లీలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెండ్ అయ్యారు. కాగా జగదీష్ రెడ్డి అంశంలో కాంగ్రెస్ సభ్యులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశాన్ని చట్టసభల ఎథిక్స్ కమిటీకి పంపాలని కాంగ్రెస్ సభ్యులు కోరారు. కాగా రెండవ రోజు అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద కార్యక్రమం మొదలైంది. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. సభ మీ ఒక్కరిదే కాదని స్పీకర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దీనిపై మండిపడిన కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగగా.. సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం అయ్యాక.. జగదీష్‌రెడ్డిని సమావేశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటికి వెళ్లిపోయారు. సచివాలయం రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అయితే జగదీష్ రెడ్డి స్పీకర్ ను అగౌరవపరిచేలా మాట్లాడిన అంశాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని కాంగ్రెస్ సభ్యులు కోరారు. దీంతో గతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్ లకు జరిగినట్లు సభ్యత్వరద్దు దిశగా నిబంధనలు, ఇతర రాష్ట్రాల నిర్ణయాలు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.





## మంత్రి పదవి ఇవ్వడం రేవంత్ రెడ్డి చేతిలో లేదు

- **ఢిల్లీ నుండి ఆదేశాలు రావాలి**
- **విజయశాంతి ఢిల్లీకి వెళ్లి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్నారు**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**


**హైదరాబాద్, మహా:** తనకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్నప్పటికీ ఆయన చేతిలో ఏమీ లేదని, ఢిల్లీ నుండి ఆదేశాలు రావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవులు నిర్ణయించేది రేవంత్ రెడ్డి కాదని, పార్టీ అధిష్ఠానం ఢిల్లీలో నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఉందని, కానీ ఇవ్వలేకపోతున్నాడని అన్నారు. విజయశాంతి ఢిల్లీకి వెళ్లి ఎమ్మెల్సీ పదవిని తెచ్చుకున్నారని ఆరోపించారు. రెండు వారాల క్రితం కూడా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచింది తాను ఒక్కడినేనని, కాబట్టి తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని వ్యాఖ్యానించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే వచ్చే ఎన్నికలలో వేరే పార్టీ వాళ్లను నేనే గెలిపిస్తానని వ్యాఖ్యానించారు.

## కాల్పుల విరమణకు పుతిన్ రెడ్ సిగ్నల్

### మిలిటరీ దుస్తుల్లో పుతిన్ పర్యటన

**కుర్స్క్ ప్రాంతాన్ని చేజిక్కించుకున్న రష్యా**

**మహా:** ఉక్రెయిన్ బోర్డర్ వద్ద ఉన్న కుర్స్క్ ప్రాంతంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటించారు. ఆ ట్రిప్ చేపట్టిన సమయంలో పుతిన్ మిలిటరీ దుస్తుల్లో కనిపించారు. ఫ్రంట్‌లైన్‌లో ఆయన ఆ దుస్తులతో వెళ్లడం ఇదే తొలిసారి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న కుర్స్క్ ప్రాంతంలో పుతిన్ ఉన్నట్లు ఓ వీడియోను కూడా రిలీజ్ చేశారు. కుర్స్క్ లో పర్యటించిన పుతిన్ ధైర్యసాహసాలను నిపుణులు మెచ్చుకున్నారు. చాలా ప్రమాదకరమైన ప్రాంతంలో ఆయన పర్యటించినట్లు కొందరు పేర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పలుమార్లు ఫ్రంట్‌లైన్‌లో టూర్ చేశారు. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో 30 రోజుల కాల్పుల విరమణ పాటించేందుకు జెలెన్‌స్కీ అంగీకరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ అధికారులతో అమెరికా ప్రతినిధులు నిర్వహించిన మీటింగ్‌లో ఆ ఒప్పందం కుదిరింది. అయితే ఈ ఒప్పందాన్ని పుతిన్ అంగీకరిస్తారా లేదా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కాల్పుల విమరణ ఒప్పందాన్ని అంగీకరించేందుకు పుతిన్ సిద్ధంగా లేరని, అందుకే ఆయన మిలిటరీ దుస్తుల్లో కనిపించారన్న చర్చ ఇపుడు వినబడుతోంది.



## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**మహా:** బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పసిడి ధర రూ.600 పెరిగి రూ.89,450 పలికింది. గత నెల 20వ తేదీన ఇదే స్థాయిలో ఉన్న పసిడి ధర ఈ రోజు మళ్లీ అదే స్థాయికి చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పెరిగిన కారణంగా ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వెండి ధర కూడా పెరుగుతోంది. కిలో వెండి సుమారు రూ.1,000 పెరిగింది. గత సెషన్‌లో రూ. 1,00,200గా ఉన్న వెండి ధర ఈరోజు రూ. 1,01,200కి చేరుకుంది. అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సు 2,946 డాలర్లకు చేరుకుంది. అమెరికాలో అంచనాలకు మించి ద్రవ్యోల్బణం నమోదయింది. దీంతో ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశముంది. ఈ కారణంతో పెట్టుబడిదారులు బంగారం వైపు చూస్తున్నారు.

## సస్పెన్షన్‌కు నిరసనగా..
## ట్యాంక్ బండ్‌పై బీఆర్ఎస్ ధర్నా



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లోని భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. అసెంబ్లీ నుంచి జగదీష్ రెడ్డిని అక్రమంగా సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్నారు. అసెంబ్లీ నుంచి సస్పెండ్ అయిన నేపథ్యంలో అసెంబ్లీ ప్రాంగణం నుంచి వెళ్లిపోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి మార్షల్స్ చెప్పారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు, కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్.. మార్షల్స్‌తో వాగ్వాదానికి దిగారు. ఎల్పీ రూమ్‌లో ఉంటే తప్పేంటని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ రూల్ బుక్ చూపించాలని డిమాండ్ చేశారు. అదంతా కాదు.. జగదీష్ రెడ్డి బయటకు వెళ్లాల్సిందే అని.. పంపిచేశారు. దీంతో అటు నుంచి నేరుగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నేతలు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు.



## కేసీఆర్ అసెంబ్లీకి వచ్చింది మస్టర్ కోసమే

### సభ పట్ల కనీస గౌరవం లేని నాయకులను తయారు చేసిన పార్టీ బీఆర్ఎస్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** కేసీఆర్ అసెంబ్లీకి వచ్చింది మస్టర్ కోసమే కానీ ప్రజల కోసం కాదని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏకగ్రీవం అయిన కాంగ్రెస్ ఎమ్మెల్సీలతో గాంధీభవన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అద్దంకి మాట్లాడుతూ.. స్టేచర్ గురించి మాట్లాడే స్థాయి నియంతలకు ఉంటుందని, హిట్లర్ కూడా స్టేచర్ గురించే మాట్లాడి, అబద్ధాలను ప్రచారం చేయడానికి మంత్రినే పెట్టాడని, కేసీఆర్ కూడా అదే చేస్తున్నాడని వ్యాఖ్యానించారు. స్పీకర్ పట్ల, రాజ్యాంగం పట్ల, సభ పట్ల కనీస గౌరవం లేని నాయకులను తయారు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు.

## నేడు గ్రూప్-3 ఫలితాల విడుదల

**హైదరాబాద్, మహా:** గ్రూప్3 ఫలితాలు శుక్రవారం విడుదలకానున్నాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టు(జీఆర్ఎల్)ను టీజీపీఎస్సీ విడుదలచేయనున్నది. నవంబర్ 17, 18న నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షలకు 5,36,400 మంది దరఖాస్తు చేయగా, 2,69,483(50.24శాతం) మంది మాత్రమే హాజరయ్యారు. దాదాపు 49.76శాతం అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారి జీఆర్ఎల్‌ను శుక్రవారం విడుదల చేస్తారు. ఇప్పటికే గ్రూప్ 1, గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేశారు.

# సీన్ రివర్స్

### భార్యలు తాగుతున్నారని పోలీస్ స్టేషన్లో భర్తల ఫిర్యాదు

**మహా :** మా ఇంటాయన తాగు బోతు అయిపోయాడు. సంసారం నాశనమైపోతుందని అడవాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం సహజం. కానీ, ఇక్కడ మాత్రం మా ఆడాళ్లు తాగుబోతులైపోయారని, తమ కష్టాన్ని తాగుడుకే దారపోస్తున్నారని, పురుష మా లోకం లబోదిబోమంటున్నారు. మద్యానికి బానిసలైన మా పెళ్లాలు తాము కూలి పనులు చేసిన సంపాదిస్తున్నదంతా సారాకు తగలేస్తున్నారని, మీరే తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో వెలుగుచూసింది. బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటు సారా తయారుచేస్తూ విక్రయిస్తున్నారని తెలిపారు. ఊళ్లో మగాళ్లంతా కూలిపనులు చేస్తూ డబ్బులు సంపాదిస్తుంటే అడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి ధారబోసేస్తున్నారని వాపోయారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమై తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని వారికి ఏడుపు ఒక్కటే తక్కువయ్యింది. సారా తయారీ స్థావరాలపై దాడులు చేయాలని వారు కోరారు. బుధవారం పోలీసులు, ఆబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన బాధితులు.. సారాను అడ్డుకోవాలని కోరారు.



## హైడ్రా తీరుపై భగ్గుమన్న జడ్చర్ల ఎమ్మెల్యే

### ఫిర్యాదు చేస్తే రిసిప్ట్ ఇవ్వడం లేదు

**అసెంబ్లీలో ప్రస్తావిస్తా.. మీడియాతో చిట్ చాట్**

**మహా:** హైడ్రా తీరుపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫైర్ అయ్యారు. హైడ్రా అధికారుల తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. గురువారం అసెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన హైడ్రా కు పిర్యాదు చేస్తే రిసిప్ట్ ఇవ్వడం లేదని, మ్యాన్ హట్టన్ ప్రాజెక్టు.. బీఆర్ఎస్ హయాంలో అతి పెద్ద స్కాం అన్నారు. దీనిపై హైడ్రా కు పిర్యాదు చేస్తే.. రిసిప్ట్ ఇవ్వడం లేదని పట్టించుకోవడం లేదని అన్నారు. దీనిపై అసెంబ్లీ లో జీరో అవర్ లో ప్రశ్న వేస్తానని, వదిలిపెట్టనన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులపై బీజేపీ కుట్ర



(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్‌ను వదిలిపెట్టేది లేదు.. అవినీతి విషయంలో అన్ని లెక్కలు తేలుస్తాం'' అంటూ విజయశాంతి హెచ్చరించారు. ''నేను కొత్త మనిషిలాగా ప్రశ్నలు వేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు నేను సేవలు అందించాను. బీజేపీ, బీఆర్ఎస్ సరైన నిర్ణయాలు తీసుకోలేదు కాబట్టే ఆ పార్టీని వదిలేశాను' అని విజయశాంతి చెప్పారు. ''ఎమ్మెల్సీగా మీ బండారం బయట పెడతానని భయం అవుతోందా?. నా పార్టీని విలీనం చేయించుకొని నన్ను మోసం చేశారు. విజయశాంతికి తెలంగాణకి సంబంధం లేదా?. ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అన్నారు కాబట్టి నేను బీజేపీకి వెళ్లాను. నేను తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు కేసీఆర్ టీడీపీలో ఉన్నారు. తెలంగాణ కేసీఆర్ సొత్తు కాదు. తెలంగాణ రాష్ట్ర సాధనకు నా వంతు కృషి నేను చేశాను. తెలంగాణ ఇస్తున్న సమయంలో కేసీఆర్ పార్లమెంటులో లేరు'' అని విజయశాంతి అన్నారు. ''కేసీఆర్ తన దొరబుద్ధి నిరూపించుకుంటున్నారు. దొరలు ఓటేస్తేనే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారా?. నింద వేయడం కాదు. నేను గట్స్ ఉన్న మహిళని. ప్రతిరోజూ నన్ను అవమానించారు. నన్ను హింసపెట్టి పార్టీని విలీనం చేయించుకున్నారు. ఇద్దరి ఆశయం తెలంగాణ రాష్ట్రం అయినప్పుడు రెండు పార్టీలు ఎందుకని అనుకున్నాం. తెలంగాణ వ్యతిరేకి కిరణ్ కుమార్‌రెడ్డి బీజేపీలోకి వచ్చినందుకు ఆ పార్టీని వదిలేశాను. మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి, కిషన్ రెడ్డి స్నేహితులు '' అని విజయశాంతి పేర్కొన్నారు. కాపలా కుక్కలాగా తెలంగాణని కాపాడుకున్నాం. 7 లక్షల కోట్ల అప్పు ఎలా అయిందో విడిచిపెట్టకుండా అడగాలి. కేసీఆర్ మోసాలన్నీ బయటకి తీయాలి. కేసీఆర్ ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడు. మేం కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రం ఇది'' అంటూ విజయశాంతి వ్యాఖ్యానించారు.

# 15 నుంచి ఒంటి పూట బడులు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు. ఈ మేరకు పాఠశాల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు. దీంతో, వేసవి సెలవుల వరకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు మాత్రమే నిర్వహిస్తారు. ఉదయం 8 గంట లకు ప్రారంభమై.. మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సెంటర్లలో మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రంజాన్ మాసం కావటంతో ఉర్దూ పాఠశాలలకు ఇప్పటికే ఒంటి పూట బడులు అమల్లోకి వచ్చాయి.

# సీతారామతో ఖమ్మంలో జలవిప్లవం

## 8 లక్షల ఎకరాలకు సాగునీరు - భవిష్యత్తుకు బంగారు బాట

### రైతులకు అక్షయపాత్ర - 25 లక్షల మందికి రూ.21 వేల కోట్లు రుణమాఫీ

### రూ.10 వేల కోట్లతో రైతు బంధు - అహర్నిశ సేవలో ప్రభుత్వం

### టన్నెల్ లోపల ట్రాక్టర్ నడిపిన మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం



**ఖమ్మం మహా:** తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో స్వర్ణయుగం దిశగా దూసుకెళ్తోంది. ఈ ప్రయాణంలో సీతారామ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలుస్తోంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు గోదావరి జలాల సందడి మిన్నంటనుంది. రైతన్నల కష్టం తీరే రోజు దగ్గరపడుతోంది. భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా సమృద్ధిగా సాగు చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది.

**సీతారామ ప్రాజెక్టు – నీటి కోసం శతాబ్దాల ఆశలు సాకారం!**

సీతారామ ప్రాజెక్టు కాలువలు, టన్నెల్స్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన యాతాలకుంట టన్నెల్ పనులను స్వయంగా పరిశీలించారు. టన్నెల్ లోపలకు ట్రాక్టర్ నడుపుతూ వెళ్లి అధికారులకు పనుల పురోగతిపై సూచనలు అందించారు.

**రైతులకు భారీ లాభాలు – రూ.21 వేల కోట్ల రుణమాఫీ, రూ.10 వేల కోట్ల రైతుబంధు**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసింది. అంతేగాక, రూ.10 వేల కోట్లు రైతుబంధుకు కేటాయించి, నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది. ప్రత్యేకంగా సన్న వడ్లకు బోనస్ కింద రూ.900 కోట్లకు రూ.1,100 కోట్లు కేటాయించడంతో ఖమ్మం రైతులకు నూతన శక్తి లభించింది.

**నీటి కొరతను శాశ్వతంగా తరిమేయనున్న గోదావరి**

ప్రత్యేకించి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాగునీటి కొరత సమస్య ఎప్పటికీ తలెత్తకుండా గోదావరి జలాలను వాడకమే శాశ్వత పరిష్కారం అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి కాగానే లంక సాగర్ ప్రాజెక్టు ద్వారా చెరువులకు గోదావరి జలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.

**ప్రాజెక్టు పనుల వేగవంతానికి ప్రత్యేక ఆదేశాలు**

సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి తుమ్మల, భూసేకరణ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. "ప్రాజెక్ట్ పనులు ఎక్కడా ఆగిపోకూడదు. భూసేకరణ పరిహారం విషయంలో ఏ కుటుంబాల మధ్య విభేదాలున్నా, వాటిని త్వరగా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలి" అని స్పష్టం చేశారు.

**ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టు పూర్తి – అధికారుల ప్రకటన**

సీతారామ ప్రాజెక్టు పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేసి గోదావరి జలాలను విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.

**రైతులకు, అధికారులకు మంత్రి తుమ్మల పిలుపు**

"ఇది నా స్వప్న ప్రాజెక్టు. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే నా లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తిచేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి. భూసేకరణలో సహకరించిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని తుమ్మల చెప్పారు.

**ఖమ్మం జిల్లాలో అభివృద్ధికి కొత్త దిశ**

ఖమ్మం జిల్లాకు గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు, జాతీయ రహదారులు, కొత్త రోడ్డు ప్రణాళికలతో అభివృద్ధి మరో స్థాయికి చేరుకుందని మంత్రి తుమ్మల తెలిపారు. "భవిష్యత్తు వ్యవసాయ రంగానిదే. అందుకే రైతన్నలు హార్టికల్చర్‌పై దృష్టి సారించి ఆర్థిక సుస్థిరత సాధించాలి" అని రైతులకు పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల వెంట ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, ఆర్డీవో రాజేందర్ గౌడ్ తదితర అధికారులు ఉన్నారు




# అధికారుల అలసత్వం వల్లే సర్కారుకు చెడ్డపేరు

## కింది నుండి పైస్థాయి వరకు జాడ్యం

- పని చేయకపోతే ప్రభుత్వం నుండి సీరియస్ చర్యలు తప్పవు
- భగ్గుమన్న పీసీసీ చీఫ్ మహేష్
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో విజయశాంతి పాత్ర




**హైదరాబాద్, మహా:** కొందరు అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, చిన్న స్థాయి అధికారి నుండి పెద్ద స్థాయి అధికారుల వరకు అలసత్వం వహిస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. ఎమ్మార్వో అయినా, ఐఏఎస్ అయినా పని చేయకపోతే ప్రభుత్వం నుండి సీరియస్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేటీఆర్, హరీష్ ఒకట్టై కవితని బయటకి పంపే ప్రయత్నం చేస్తున్నారని, మహిళకు మంత్రి పదవి ఇవ్వకపోతే కవితకి అడగడం చేత కాలేదు కానీ బీసీల కోసం మాట్లాడే హక్కు కవితకి ఎక్కడిదని ప్రశ్నించారు. సామాజిక న్యాయానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో విజయశాంతి ఉంటుందని, విజయశాంతిని ప్రశ్నించే హక్కు ఇతర పార్టీలకు లేదన్నారు. అద్దంకి, విజయశాంతి, శంకర్ నాయక్ రాకతో మండలిలో తమ బలం పెరుగుతుందన్నారు. జగదీశ్వర్ రెడ్డి వ్యవహరించిన తీరు సరిగా లేదని, కేటీఆర్ గవర్నర్ పై వ్యవహరించిన తీరు అందరం చూశామని, దళితులపై కేసీఆర్ పద్ధతి ఎలా ఉండేదో అందరికీ తెలుసున్నారు. భట్టి విక్రమార్కకు సీఎల్పీ హోదా లేకుండా చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో విజయశాంతి పాత్ర ఉందని, 2023 ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్ గా విజయశాంతి పని చేశారన్నారు. మహిళలకు మంత్రి పదవి ఇవ్వని బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం మాట్లాడడం సిగ్గుచేటని, నిరంతరం పార్టీ కోసం పని చేసిన వ్యక్తులకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ నాయకుల మీటింగ్ కి తప్పకుండా వెళ్తామన్నారు. దక్షిణ భారత దేశంలో పార్లమెంట్ సీట్లు పెంచకపోతే ఊరుకోబోమన్నారు.



# పాత సామాన్లు బీజేపీ నుండి పంపిస్తేనే అధికారం

**సీఎంతో అంటకాగుతున్న బీజేపీ నేతలు**

**బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఫైర్**

**హైదరాబాద్ :** తెలంగాణలో హిందూవులు సేఫ్‌గా ఉండాలంటే.. బీజేపీ అధికారంలోకి రావాలన్నారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే ఇక్కడ పెత్తనం కొనసాగిస్తున్న పాత సామానంతా బీజేపీ నుంచి బయటికి వెళ్లిపోవాలంటూ కీలక కామెంట్స్ చేశారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలన్నారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. ఆ సీఎంతోని బీజేపీలోని కొందరు నేతలు రహస్యంగా సీక్రెట్ మీటింగులు పెట్టుకుంటారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇది నా పార్టీ నా అయ్యా పార్టీ అనేవోలు తెలంగాణలో చాలా మంది ఉన్నారు.. వాళ్లను రిటైర్ చేస్తేనే బీజేపీకి మంచి రోజులు తెలంగాణలో వస్తయి.. ఇది నేను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని రాజాసింగ్ చెప్పుకొచ్చారు.

# వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ ఎంపిక

## కృష్ణ భాస్కర్ కు ఉపముఖ్యమంత్రి అభినందనలు

### భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్

**మహా:** వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు తెలంగాణ ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక అయ్యారు. స్టాటిస్టిక్స్ మరియు అనాలిటిక్స్ సంబంధించిన అంశంపై గత సంవత్సరం నుంచి ప్రపంచ బ్యాంకు ఫెలోషిప్ కోర్సు నిర్వహిస్తుంది. మాస్టర్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ లో చదువుకొని అందులో చేసిన ప్రాజెక్టు వర్క్ ప్రధాన ఆధారంగా ఈ ఫెలోషిప్ కు ఎంపిక చేశారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఫెలోషిప్ కోసం 2600 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 33 మంది ప్రభుత్వంలో పని చేసిన అధికారులను ఎంపిక చేశారు. కాగా భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్ కావడం గమనార్హం. ఫెలోషిప్ లో భాగంగా వాషింగ్టన్ డిసీలో తొమ్మిది రోజుల పాటు నేరుగా ట్రైనింగ్ పొందేందుకు రావాలంటూ వరల్డ్ బ్యాంక్ అధికారులు కృష్ణ భాస్కర్‌కు ఆహ్వానం పంపారు. ఆరు నెలల కోర్సులో భాగంగా ప్రత్యేక శిక్షణ తదుపరి డిజిటల్ అనుబంధంగా ఈ కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఫెలోషిప్ కు ఎంపికైన కృష్ణ భాస్కర్ అమెరికా వెళ్లడానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్సు కు సంబంధించిన వ్యయం మొత్తం వ్యయం మొత్తం వరల్డ్ బ్యాంక్ భరిస్తుంది. స్టాటిస్టిక్స్ మరియు అనాలటిక్స్ సంబంధించి అనుబంధాన్ని గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలో ప్రభుత్వ అధికారులను ప్రోత్సహించాలనేది వరల్డ్ బ్యాంక్ ఆలోచన. ఈనెల 18 నుంచి 27 వరకు అమెరికాలో ప్రత్యక్ష కోర్సు జరగనుంది.




**కృష్ణ భాస్కర్ కు ఉపముఖ్యమంత్రి అభినందనలు**

ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు ఎంపికైన తన స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ను గురువారం అసెంబ్లీ ఆవరణలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందించారు. భారతదేశ వ్యాప్తంగా ఒకే ఒకరు ఎంపిక కావడం అది మన రాష్ట్రానికి చెందిన ట్రాన్స్కో సీఎండి కావడం పై హర్షం వ్యక్తం చేశారు.

# డీలిమిటేషన్‌పై దక్షిణాది పోరు

## తేడాలొస్తే సౌత్ కంట్రీ

### ఉత్తరాది పెత్తనంపై పోరులో తగ్గేదెలే.. స్టాలిన్ సారధ్యంలో బిగ్ స్టెప్

### సౌత్ వర్సెస్ నార్త్ గా మారుతున్న పోరు

### ఆదాయంలో సౌత్ టాప్.. దేశానికి అత్యధిక ఆదాయం ఇక్కడే

### పాలనలో అత్యల్ప భాగస్వామ్యం.. అసమానతల రాజ్యం



**మహా:** ఇప్పటికే దేశంలో సౌత్ పై కేంద్రం వివక్ష చూపుతుందన్న అభిప్రాయం ఉంది. ఇపుడు డీలిమిటేషన్ కోసం సౌత్ అంతా ఏకమై ఉత్తరాది పెత్తనంపై గర్జిస్తోంది డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం స్టాలిన్ నిర్వహిస్తున్న చైన్నై అఖిల పక్ష సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డిని, బీఆర్ఎస్ పార్టీని ఆహ్వానించారు. తమిళనాడు మున్సిపల్ శాఖా మంత్రి కే.ఎన్ నెహ్రూ, ఎంపీలు ఎన్. ఆర్ ఇలాంగో, కనిమొళిల బృందం సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తాము డీలిమిటేషన్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అఖిల పక్ష భేటీకి హాజరవుతామని..పోరాట కార్యాచరణ నిర్ణయిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)తో దక్షిణాది రాష్ట్రాలకు కలిగే నష్టాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై డీలిమిటేషన్ వ్యతిరేకంగా ఒత్తిడి పెంచేందుకు క్రమంగా ఐక్య కార్యాచరణకు సిద్ధమవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే తమ రాష్ట్రాలలో పార్లమెంట్ సీట్లు తగ్గిపోవడంతో పాటు సమాఖ్య విధానమే బలహీన పడుతుందని, పార్లమెంట్ పరంగా ఉత్తర భారత పెత్తనం మరింత పెరిగిపోతుందన్న ఆందోళనను దక్షిణాది రాష్ట్రాలు వ్యక్తం చేస్తున్నాయి. డీలిమిటేషన్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడులోని అధికార పార్టీ డీఎంకే సీఎం స్టాలిన్ ఇప్పటికే పునర్విభజన ప్రక్రియను మరో 30 సంవత్సరాల పాటు వాయిదా వేయాలని కోరుతూ తమిళనాడులో అఖిలపక్ష సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. పార్లమెంటు వేదికగా తమ వాదనను పార్టీ ఎంపీల ద్వారా వినిపించారు. కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేసిన తమిళనాడు, కేరళ, పంజాబ్, కర్ణాటక, తెలుగు రాష్ట్రాలు డీలిమిటేషన్ తో ఎంపీ సీట్లు తగ్గి నష్టపోతాయని, జనాభా నియంత్రణ పాటించని యూపీ, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో మరిన్ని ఎంపీ సీట్లు పెరిగి లాభపడుతాయని వారు గళమెత్తారు. డీలిమిటేషన్ తో నష్టపోతున్న దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసే క్రమంలో ఈ నెల 22న చైన్నైలో అఖిలపక్ష సదస్సు ఏర్పాటుకు నిర్ణయించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు కలిగే నష్టాలపై నిర్వహించే ఈ సదస్సుకు దక్షిణాది రాష్ట్రాల సీఎంలను, పార్టీలను ఆయన అహ్వానిస్తున్నారు. ఇప్పటికే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డీలిమిటేషన్ పై స్టాలిన్ తో కలిసి పోరాడేందుకు తన అంగీకారం తెలిపారు.

**తెలంగాణ పార్టీలకు ఆహ్వానం**

సీఎం స్టాలిన్ డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న చైన్నై అఖిల పక్ష సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డిని, బీఆర్ఎస్ పార్టీని డీఎంకే బృందం గురువారం ఆహ్వానించింది. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కనిమొళి బృందం కలిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తాము డీలిమిటేషన్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అఖిల పక్ష భేటీకి హాజరవుతామని.. పోరాట కార్యాచరణ నిర్ణయిస్తామన్నారు. సీఎం స్టాలిన్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తామని, బీజేపీ దక్షిణాది రాష్ట్రాలపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తుందంటూ ఫైర్ అయ్యారు. మరో బృందం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌కు చేరుకుంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో, నాయకులతో భేటీ అయ్యారు. వారిని అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ డీలిమిటేషన్ పై తమ వ్యతిరేకతను స్పష్టం చేసింది. దక్షిణాది రాష్ట్రాలను నష్టం కల్గించే డీలిమిటేషన్ నిలిపివేయాలని బీఆర్ఎస్ సైతం డిమాండ్ చేస్తున్నది. అయితే డీలిమిటేషన్ వ్యతిరేకంగా స్టాలిన్ చేస్తున్న ప్రయత్నాలకు దక్షిణాది రాష్ట్రాలలోని ఎన్డీఏ పాలిత ప్రభుత్వాలు, పార్టీలు ఎంత మేరకు కలిసివస్తాయన్నది ఇక్కడ కీలకంగా మారింది.

**జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్**

కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికన నిర్వహించనున్నారు. జనాభా గణన అనంతరం నిర్వహించాల్సిన నియోజక వర్గాల పునర్విభజన 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ' అన్న సూత్రం ప్రాతిపదికన జరగాలని రాజ్యాంగ నిబంధన పేర్కొంది. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతి సభ్యుడు ప్రాతినిధ్యం వహించే ఓటర్ల సంఖ్య సమానంగా ఉండి తీరాలని 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ' అనే ప్రజాస్వామిక సూత్రం నిర్దేశిస్తుంది. 2021లో జనాభా గణన కొవిడ్ మహమ్మారి కారణంగా జరగలేదు. జనాభా ప్రాతిపదికన నియోజవర్గాల పునర్విభజన జరుగాల్సి ఉండటంతో జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లు ఎక్కువ పెరిగే అవకాశముంది. కేంద్రం గతంలో నిర్దేశించిన కుటుంబ నియంత్రణ గట్టిగా అమలు చేసి దక్షిణాది రాష్ట్రాలలో జనాభా భారీగా తగ్గడంలో ఆ మేరకు ఈ రాష్ట్రాలలో ఎంపీల స్థానాలు తగ్గనున్నాయి.

**ఉత్తరప్రదేశ్ దే సర్కార్**

ఇప్పటికే దేశంలోనే అత్యధికంగా 80 ఎంపీ స్థానాలుకలిగి ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఎంపీల సంఖ్య 2026డీలిమిటేషన్ తర్వాతా 143కి పెరిగే అవకాశం ఉంది. అసలే కేంద్రంలో అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకైనా ఇప్పటికే యూపీలో సాధించే ఎంపీ సీట్లు కీలకంగా ఉంటున్నాయి. యూపీలో ఎంపీ సీట్ల సంఖ్య 143కి పెరిగితే దేశ విధాన పర నిర్ణయాల్లో, నిధుల వాటాలో ఆ రాష్ట్రం ఆధిపత్యం మరింత పెరుగనుంది. నియోజకవర్గాల పునర్విభజనతో ఎక్కువ లాభం పొందే రాష్ట్రం యూపీ అవుతుంది. యూపీతో పాటు డీలిమిటేషన్ తో బీహార్‌లో లోక్‌సభ స్థానాల సంఖ్య 40 నుండి 79కి, మహారాష్ట్రలో 48 నుండి 76కి, మధ్యప్రదేశ్‌లో 29 స్థానాల 52కు, రాజస్థాన్‌లో 25 నుండి 44 స్థానాలకు పెరిగే అవకాశముందంటున్నారు. ఈ లెక్కల మేరకు డీలిమిటేషన్ తో పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం భారీగా తగ్గిపోయి.. ఉత్తరాది రాష్ట్రాల ప్రాతినిధ్యం మరింత పెరిగిపోనుంది. అంటే దక్షిణాది రాష్ట్రాలు భయపడుతున్నట్టు ఇక్కడి ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండానే ఉత్తరాది సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు.

**సౌత్ కంట్రీ**

అంతేగాక ఉత్తర, దక్షిణాదిల మధ్య తీవ్ర అసమానతలు నెలకొని రాజ్యంగంలో పేర్కొన్న సమాఖ్య స్ఫూర్తి, దేశ సమైక్యత ప్రశ్నార్థకం కానుందన్న వాదన కూడా వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ తో తలెత్తే సమస్యలు దేశంలో కొత్త సవాళ్లను తెరపైకి తెచ్చేదిగా ఉన్నాయి. డీలిమిటేషన్ వెనుక బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉందని..ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాల ఎంపీ సీట్లతో కేంద్రంలో పాగా వేస్తున్న ఆ పార్టీ భవిష్యత్తులో పెరుగనున్న ఉత్తరాది ఎంపీ సీట్లతో అధికారాన్ని మరింత పదిలం చేసుకునే ప్రయత్నం చేస్తుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇన్ని ఆందోళనల నేపథ్యంలో డీలిమిటేషన్ ను బీజేపీయేతర పార్టీలు, దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న క్రమంలో ఈ నెల 22న చైన్నైలో జరిగే అఖిల పక్ష సమావేశం ఈ వ్యవహారంలో కీలక పరిణామంగా నిలవనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

EDITORIAL సంపాదకీయం

# రంగు.. రబ్బారబ్బా

మహా, ప్రత్యేకం:
హోలీ అంటే గుర్తొచ్చేది రంగులే. రంగు రబ్బారబ్బా అంటూ చల్లుకోవడమే. జీవితాన్ని ఆనందమయం చేసుకోవడమే. హోలీకి చిన్నా పెద్దా అనే తేడా లేకుండా రంగులు చల్లుకుంటారు. ఆనందంగా గెంతులు వేస్తారు నీళ్లల్లో తడుస్తూ రంగుల నీళ్లు చల్లుకుంటూ డాన్సులు వేస్తారు. హోలీ పండుగ పూట రంగుల్ని ఒకరిపై ఒకరు చల్లుకోవడం వెనక ఓ ప్రత్యేకమైన కారణం ఉంది. ఆ రంగు వెనకాల ఒక్కో రహస్యం దాగి ఉంది. ఒక్కో రంగు ఒక్కో భావాన్ని ప్రేరేపిస్తుంది. పురాణాల్లో రంగుల గురించి రకరకాల కథలు ప్రచారంలో ఉన్నాయి.

## ఎరుపు.. అనంత ప్రేమకు చిహ్నం

ప్రమాదానికి సంకేతంగా భావించే ఎరుపు రంగుకి 'హోలీ' ప్రత్యేక గుర్తింపును అందించింది. అనంతమైన ప్రేమకి ఇది చిహ్నం. సున్నితత్వం, కోరిక, సంతోషాలకు ప్రతీకగా చెప్తారు. పైగా ఎరుపు ఏకాగ్రతను పెంచుతుంది. ఈ రంగు జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.

## గులాబీ.. మధురభావన

ప్రేమను తెలియజేసే రంగు ఇది. గులాబీ రంగుతో ఆనందం వెల్లివిరిస్తుం ది. మనిషికి మధురమైన భావనలను కలిగిస్తుంది. గులాబీ, నలుపు రంగును మేళవిస్తే ఆ ఆనందం రెట్టింపు అవుతుంది. హోలీలో గులాబీ రంగుకు ప్రాధాన్యం ఎక్కువగా ఇస్తుంటారు.

## పసుపు.. శక్తికి ప్రతీక

ఆధ్యాత్మిక భావనలో పసుపు పవిత్రతకు సూచిక. శక్తికి, వెలుగుకు ప్రతీక. తెలివిని సూచించేదని పెద్దలు చెప్తుంటారు. సహజ సిద్ధంగా తయారు చేసే ఈ రంగు వాతావరణాన్ని ఆహ్లాదంగా మార్చేస్తుంది. అందుకే హోలీలో ఈ రంగును ఎక్కువగా ఉపయోగించాలని సూచిస్తుంటారు.

## కాషాయం.. స్థిరత్వం

ఎరుపు, పసుపు ఛాయలు కలిగిన నారింజ రంగు స్థిరత్వాన్ని కలిగి స్తుంది. మనం ఎప్పుడూ నవ్వుతూ, తుళ్లుతూ ఉండేలా చేస్తుంది. అయితే సరదాని పంచే ఈ రంగుకి హోలీలో ప్రాధాన్యం తక్కువగా ఉంటుంది.

## నీలం.. ప్రశాంతత

దైవత్వంతో ముడిపడి ఉన్న రంగు. ప్రశాంతత, నెమ్మదితనాలను సూచిస్తుంది. మనలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఈ రంగు ఉపయోగపడుతుందని.. తద్వారా జీవితాన్ని ఉత్సాహంగా గడపవచ్చని పెద్దలు చెప్తారు.

## ఆకుపచ్చ.. శాంతి

ప్రకృతితో సన్నిహితం కలిగిన రంగు. దుష్ట గ్రహాలకు, శక్తులకు వ్యతిరే కంగా పచ్చదనం పనిచేస్తుందని పెద్దలు చెప్తుంటారు. శాంతి, పవిత్రతలకు సూచిక. అలిసిపోయిన శరీరాలకు విశ్రాంతిని అందిస్తుంది.

## ఊదా.. ఉద్వేగం

పసుపు, ఎరుపు రంగుల మిశ్రమం. నాణ్యత, సంపదలకు సంకేతం. రంగుల్లో రా జసమైనది. మనిషిలో ఉద్వేగాలను, ఉద్రేకాల ను రేకెత్తించడంలో ఉపయోగపడుతుంది.

## నలుపు.. అధికారం

రహస్యానికి గుర్తుగా నలుపు రంగును అభివర్ణిస్తుంటారు. అదేవిధంగా శక్తి, భయాలకు గుర్తుగా చెప్తుంటారు. అధికారాన్ని సూచించే రంగు నలుపే. ఈ రంగును మనిషి విలాసానికి ప్రతీకగా భావిస్తారు.




## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# నేచురల్ కలర్స్ ఈజీగా తయారు చేసుకోండిలా!

హోలీ వచ్చిందంటే ఆ సంతోషమే వేరు. సరదాలు, రంగులు కలగలిసిన చక్కటి రంగుల పండుగ హోలీ. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఒకరిపై ఒకరు సంతోషంగా రంగులు జల్లుకుంటూ సంబరంగా జరుపుకునే పండుగ. ఈ పండుగ హోలీ వెనుక అనే పురాణగాథలున్నాయి. అంతేకాదు పండుగ వేడుకల్లో ఆరోగ్యకరమైన ఆయుర్వేదకర ప్రయోజనాలున్నాయి. వణికించే చలి పులి పారిపోతుంది. వేసవి కాలం వచ్చేస్తుంది. ఈ గాలి మార్పు కారణంగా జ్వరాలు, జలుబూ మేమున్నాం అంటూ వచ్చేస్తాయి. వీటిని అడ్డుకునేందుకే ఔషధగుణాలున్న పువ్వులు, ఆకుల పొడులను నీళ్లలో కలిపి చల్లుకునేందుకు ఈ వేడుక పుట్టిందని పెద్దలు చెబుతారు. కానీ కాలక్రమంలో సహజమైన రంగుల స్థానంలో రసాయనాలుమిళితమైన ప్రమాదక రంగులు వచ్చి చేరాయి. పైగా నాచులర్ కలర్స్‌తో పోలిస్తే చవగ్గా దొరుకుతాయి. అందుకే ఇంట్లోనే తక్కువగా ఖర్చుతో ఆర్గానిక్‌గా తయారు చేసుకునే కలర్స్ గురించి తెలుసుకుందాం. తద్వారా అటు ఆరోగ్యాన్ని, ఇటు ప్రకృతిని కాపాడుకున్నవారమవుతాం.

పండుగ వేడుక అంటే సంతోషాన్ని మిగిల్చాలి. ఆనందంగా గడిపిన క్షణాలు మనకు లేనిపోని సమస్యల్ని, రోగాలను తీసుకు రావడం కూడదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఆ చెట్ల ఆకులతోనూ, పరిసరాలలో ఉన్న ప్రకృతి వనరులతోనూ సహజమైన రంగులు తయారు చేసుకోవచ్చు. ముఖ్యంగా మందారం, బంతి, చేమంతిలా పూలతోపాటు, గోరింటాకుతో పచ్చని రంగు, టొమాటో, క్యారట్‌లతో ఎరుపు రంగు, బీట్‌రూట్‌తో గులాబీ రంగు, పసువు కొమ్ములతో పసుపు రంగులు తయారు చేసు కోవచ్చు. మోదుగుపూల రసాన్ని మర్చిపోతే ఎలా? మోదుగ, మందార పూలను మరిగించిన నీటిలో ఔషధగుణాలు ఎక్కువగా ఉంటాయి. అంతేకాదు హోలీ పండుగ పూట చలువ చేసే పానీయాలు తాగి, మిఠాయిలు తినడంవల్ల రోగాలు దరి చేరవని అంటారు.

పసుపు: బంతి పువ్వులు, నారింజ తొక్కల పొడి, చేమగడ్డ పొడి, పసుపు వంద సమపాళ్లలో తీసుకొని కలుపుకోవాలి.దీనికి కొద్దిగా నిమ్మ రసం వేసి ఒక పెద్ద పాత్రలో బాగా కలిపితే చక్కటి పసుపు రంగు తయారవుతుంది. దీన్ని నీళ్లలో కలుపుకుంటే లిక్విడ్ కలర్‌గా మారిపో తుంది.

**ఎరుపు:** మందార పువ్వులను శుభ్రంగా కడిగి ఎండలో ఆరబెట్టాలి. వీటిని మెత్తని పొడిగా నూరుకుంటే ఎరుపు రంగు సిద్ధమైనట్లే. ఇది ఎక్కువ మొత్తంలో కావాలనుకుంటే దీనికి కొంచెం బియ్యప్పిండి యాడ్ చేసుకుంటే చాలు. మందారంతోపాటు ఎర్ర చందనం పౌడర్(కొం చెం ఖరీదైనదే)కలిపితే రెడ్ కలర్ తయారవుతుం ది. ఎర్ర చందనం శరీరానికి చల్లదనాన్ని అం దిస్తుంది. తడి, పొడి రూపంలో వాడుకోవచ్చు

**గోధుమరంగు**

గోరింటాకు పొడి ఒక భాగం తీసుకుని అందులో నాలుగు పార్ల ఉసిరి పొడిని కలపాలి. తర్వాత ఆ మిశ్ర మాన్ని నీళ్లలో కలిపితే తడి గోధుమ రంగు తయారవుతుంది. పొడి రంగు కోసం ఈ పౌడర్ల మిశ్రమానికి బియ్య ప్పిండిని కలిపితే చాలు.

**నీలం:**

జకరండ లేదా బ్లూ, ఊదా గుల్మొహార్ ఎండబెట్టి నీలం రంగును తయారు చేసుకోవచ్చు. అలాగే నీలం రంగు శంఖు పుష్పాలను నీళ్లలో నానబెడి తే చక్కటి నీలం రంగు తయారవుతుంది.

**ఆకుపచ్చ:**

గోరింటాకు పొడికి సమాన పరిమాణంలో బియ్య కలిపి గ్రీన్ కలర్ తయారు చేసుకోవచ్చు. వేప ఆకుల్ని నీటిలో బాగా మరగబెట్టి చిక్కటి మిశ్రమంగా సిద్ధం చేసుకోవచ్చు.

**కాషాయం:**

మోదుగ పూలను రాత్రి మొత్తం నీటిలో నాన బెట్టాలి. లేదంటే నీటిలో మరగబెడితే పసుపు కాషాయం రంగుల మిశ్రమంతో చక్కటి రంగు తయారవుతుంది. ఆయుర్వేద గుణాలున్న మోదుగ పూలను ఎండబెట్టి నూరుకుంటే పొడిరంగు తయారవుతుంది. గోరింటాకును నూరి నీటిలో కలిపి, కొద్దిసేపు ఉంచి వడబోసు కుంటే ఆరెంజ్ రంగు తయారు చేసుకోవచ్చు. కుంకుమ పువ్వును (ఇది కూడా చాలా ఖరీదైన ది) రాత్రంతా నీటిలో నానబెడితే తెల్లారేసరికి కాషాయం రంగు తయారవుతుంది.

**గులాబీ:**

హోలీ ఆటలో చాలా ప్రధానమైన గులాల్ గులాబీ రంగులో ఉంటుంది. బీట్ రూట్ (నీటిలో మరగబెట్టి) రసం ద్వారా దీన్ని తయారు చేయొచ్చు. బీట్ రూట్‌ను ఎండబెట్టి పౌడర్ చేసుకుని దీనికి శెనగ, పిండి, బియ్యం, గోధుమ పిండిని కలుపుకోవచ్చు.



## ఘనంగా మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి జన్మదిన వేడుకలు

- పదవులకు వన్నెతెచ్చిన మహామనిషి లోక భూమారెడ్డి
- అంతులేని ప్రజాభిమానం ఆయన సొంతం
- ఆయన .జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం
- లోకనేత భూమారెడ్డి జీవన ప్రస్థానం పుస్తకావిష్కరణలో కంది శ్రీనివాసరెడ్డి







**ఆదిలాబాద్ మహా :** విజయ డైరీ మాజీ చైర్మన్ లోక భూమా రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామైన రుయ్యాడిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. లోక భూమారెడ్డి స్వీయ రచన లోకనేత భూమారెడ్డి జీవన ప్రస్థానం పుస్తకాన్ని కంది శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి అభినందనలు తెలియజేశారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఇదేవిధంగా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మమేకమై వారి ఆదరాభిమానాలు చూరగొనాలని అభిలాషించారు. లోక భూమారెడ్డి పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. తన ఊరు కోసం, ఈ ప్రాంతవాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన అహర్నిషలు కష్టపడ్డారన్నారు. పుట్టినగడ్డకు ఏదైన చేయాలి..తరాతరాలు తన సేవలను గుర్తించుకోవాలనే తలంపుతో ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఊరు అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. సవారీబంగ్లా, రోడ్లు వేయించి గ్రామం రూపురేఖలు మార్చడంలో సఫలీకృతులయ్యారన్నారు.కొందరు మాత్రమే తమ స్వార్థం చూసుకుంటారని, ఇంకొందరు మాత్రమే ప్రజా సేవ కోసమే అంకితమవుతారన్నారు. లోక భూమారెడ్డి కారణజన్ముడని ప్రశంసించారు. ఆయన సేవలు భావితరాలకు స్ఫూర్తినివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు సాహితీ ప్రియులు గ్రామ పెద్దలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎస్పీని కలిసిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై విచ్చేసి నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్‌ను కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఆయనను పూలబోకేతో అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. మిఠాయి తినిపించారు.అనంతరం జిల్లాకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,సంద నర్సింగ్, యెల్మెల్వార్ రామ్ కుమార్, షేక్ ఇమ్రాన్,ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు,ఐ.ఎన్.టి యు.సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి రవి, నాయకులు ఎం.ఏ షకీల్, మొహమ్మద్ రఫీక్,బూర్ల శంకరయ్య,డేరా కృష్ణ రెడ్డి,అల్చెట్టి నాగన్న,దొగ్గలి రాజేశ్వర్,రతన్, ఎం.ఏ కయ్యుమ్,దాసరి ఆశన్న,అశోక్,నిమ్మల గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా
## హోలీ పండుగను జరుపుకోవాలి

- ప్రజలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పలు సూచనలు
- జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ పోస్టులు
- ఈతరాని వారు నదులు, వాగులు, చెరువులలో వెళ్లకూడదు
- ఇతరుల అనుమతి లేకుండా రంగులను చల్లరాదు
- వాహనం నడిపేటపుడు రంగులను వేయకూడదు
- తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై జాగ్రత్తలు వహించాలి




**ఆదిలాబాద్ మహా :** హోలీ పండుగ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఎస్పీ అఖిల్ మహాజన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సూచనలు తెలియజేశారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. యువత, విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈత రాని వారు స్నానం కోసం నదులు, వాగులు, చెరువులకు వెళ్లకూడదని తెలిపారు. వాహనాలు నడిపేవారిపై రంగులు చల్లుతూ ఇబ్బందులు కలిగించకూడదని సూచించారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులను పూయరాదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. కెమికల్స్ తో కూడుకున్న రంగులు కాకుండా సహజసిద్ధమైన రంగులను ఉపయోగించడం శ్రేయస్కరమని తెలియజేశారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**వరంగల్, మహా:** మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతోసమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని అలాగే ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని సూచించారు.



### సంప్రదాయ పద్ధతుల్లో
## హోలీ జరుపుకుందాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ, మహా:** సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానంగా బహిరంగ ప్రదేశాల పై అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలుపుతూ.. ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### హామీలే తప్ప అమలుకు నోచుకోని
## ప్రజా సమస్యలు



గుండు వెంకటనర్సు

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలో విలేకరుల సమావేశంలో ప్రసంగించిన గుండు వెంకటనర్సు, విమర్శలకు, ప్రతి విమర్శలు మాని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి, బునాదిగాని కాలువ పూర్తి చేయండి, అమలుకు నోచుకోని 30పడకల ఆసుపత్రి, రెవెన్యూడివిజన్,ఆర్టీసీబస్‌డిపోఅంశాలు, బిఆర్ఎస్ కాలయాపన చేశారు, అదే బాటలో కాంగ్రెస్ నడుస్తోంది అని దశబ్ద కాలంగా పాలకుల నిర్లక్ష్యంతో మోత్కూర్ మున్సిపల్ లోని అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. దశాబ్ద కాలంగా ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగు, త్రాగు నిరందించే బునాది గాని కాల్వ పనులను పూర్తి చేసి సాగు నీరు అందిస్తారని ఆశతో ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతుందని అన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసి ఆరు మాసాలు గడచినా నేటికీ పనులు ప్రారంభించలేదని విమర్శించారు. తక్షణమే పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ, రెవిన్యూ డివిజన్, బస్సు డిపో లాంటి అనేక ప్రజా సమస్యలు, దశాబ్ద కాలంగా హామీలే తప్ప అమలుకు నోచుకోలేదని, గత ప్రభుత్వం కాల యాపన చేసి కాలం వెళ్ళతీసిందని, ఈ ప్రభుత్వం కూడ అదే విధానం అవలంభిస్తుందని విమర్శించారు. నాయకులువిమర్శలు, ప్రతి విమర్శలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే తో పాటు నాయకులందరు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పానుగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలి
### సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి

- రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహణ
- పాల్గొన్న కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, మహా:** పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి అన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో హైదరాబాద్ నుండి పన్ను వసూళ్ల పురోగతి పై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో సిడిఎంఏ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రధాన కార్యాలయం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొని ఇప్పటివరకూ జరిగిన పన్ను వసూళ్ల పురోగతిని సి డి ఏం ఏ కు వివరించారు. ఈ సందర్భంగా సి డి ఎం ఏ మాట్లాడుతూ మార్చి 31 లోగా 100% పన్ను వసూళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రణాళిక బద్ధం గా వ్యవహరించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరవాసులు విధి గా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని అన్నారు. పన్ను మాఫీ తగ్గింపు, వడ్డీ రాయితీ, రిబెట్ అవకాశాలు ఉండవని సిడిఎంఏ స్పష్టం చేశారని అన్నారు. అందుచేత నగర ప్రజలు వెంటనే పన్నులు చెల్లించాలని, సుధీర్ఘ కాలం గా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే అధికారులు సిబ్బంది రెడ్ నోటీసులు అందజేశారని కావున వెంటనే పన్నులు చెల్లించాలని లేని యెడల 48 గం.లో రెసిడెన్షియల్, కమర్షియల్ సంబంధించిన ప్రాపర్టీ లను అధికారులు జప్తు చేస్తారని, కావున గృహ యజమానులు పన్నులు చెల్లించి సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ యాదవ్, ప్రసన్న రాణి, తదితరులు, పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల వద్ద
## ఓఆర్ఎస్, తాగునీరు అందుబాటులో ఉంచాలి




అదనపు కలెక్టర్ మహేందర్ జీ

**ములుగు, మహా :** యాసంగిలో పంటలు కొనుగోలు చేసేందుకు గాను ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్.మహేందర్ జీ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ యాసంగి కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రంలో సదుపాయాలను కల్పించాలన్నారు. ఎఫ్ఏక్యూ ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, డీసీవో, సివిల్ సప్లై, ఎంపీఐ, తదితర అధికారులు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసిన ఎమ్మెల్యే నాయిని

### నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే



**హన్మకొండ, మహా:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా, కొత్తగా ఏర్పాటు జరుతున్న కాలనీల కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట ,వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని,ట్రాఫిక్ ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు (కాకతీయ యూనివర్సిటీ సర్కిల్) పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.వరంగల్ కమిషనరేట్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు సంబదించి స్థానిక శాసన సభ్యుడిగా ప్రజా అవసరాల దృష్ట్యా శాయంపేట ,వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్, కేయూసీ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తన లేఖలో పేర్కొన్నారు. ఇందుకు డీజీపీ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.

### విద్యార్థులకు ఎగ్జామినేషన్
## మెటీరియల్ పంపిణీ

### వరంగల్ ఏసిపి నందిరాం ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి




**వరంగల్, మహా:** వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ మట్టెవాడ సిఐ గోపి ఆధ్వర్యంలో మట్టెవాడ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 68 పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్, కంపాస్ బాక్సు లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయడంతో పాటు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల గౌరవాలను కాపాడాలని తమ వ్యక్తిగత ఆకాంక్షలకు అనుగుణంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండి సత్ప్రవర్తనతో చక్కని భావి భారత పౌరులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ గోపి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా వ్యక్తిగత క్రమశిక్షణ పాటించి ఉన్నత విద్యాభ్యాసం వైపు దృష్టిసారించి జీవితంలో గొప్పగా స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు.



## నగరంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

**వరంగల్, మహా:** పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శానిటేషన్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. శానిటేషన్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా గురువారం ఏడవ డివిజన్ పరిధి మెయిన్ రోడ్ హనుమకొండ బస్టాండ్ ప్రాంతాలలో కమిషనర్ ఆకస్మికంగా తనిఖీలు జరిపి శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్య సిబ్బంది గ్యాంగ్ వర్క్ లు ఏరియాల్లో క్లీనింగ్ తో పాటు డ్రైన్ లు క్లీనింగ్ చేసిన క్రమం లో స్థానికుల సంతకాలు తీసుకొని లాగ్ బుక్ లో నమోదు చేయడం తో పాటు మొబైల్ నంబరు రాయాలని, స్వచ్ఛ ఆటో దారులు లాగ్ బుక్ లు నిర్వహించాలని, పిన్ పాయింట్ ప్రోగ్రాం ను పాటించాలని, చెత్త సేకరణ కు సంబంధించిన సమాచారం లాగ్ బుక్ లో ఎంట్రీ చేయాలని, సమయ పాలన పాటిస్తూ సూచించిన షెడ్యూలు ప్రకారం చెత్త సేకరణ జరగాలని అన్నారు. ఈ ప్రక్రియను శానిటరీ ఇన్స్పెక్టర్ లు నిత్యం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, జవాన్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్మర మొల్లమాంబ జయంతి

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలో కుమ్మర్ల ఆడపడుచు,తొలి తెలుగు కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మొల్లమాంబ, 585 వ, జయంతి సంధర్భంగా బిజెపి రాష్ట్ర కార్యలయం లో ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గందమల ఆనంద్ గౌడ్ మాజీ ఎంబిసి చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిండం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు, తాడురి అంజయ్య తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్,



క్రిష్ణ బీజేపీ మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి, రాదారపు మల్లేశం, తదితరుల పాల్గొన్నారు.

# పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## :జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

- 100% ఆస్తి పన్ను వసూలు చేయాలి
- గ్రామాలలో ఆస్తుల రీ అసెస్మెంట్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- పంచాయతీ రాజ్ చట్టం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- పంచాయతీ కార్యదర్శుల పని తీరు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్





**సిరిసిల్ల, మహా:** గ్రామాలలో ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ పని తీరు పై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీజుల వసూళ్ల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలు, ఇండ్ల ఆస్తి పన్ను 100% వసూలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో 17 రోజులు సమయం మాత్రమే ఉందని,ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను చేరుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా తక్కువ ఆస్తి పన్ను వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ చేశారు. ఆస్తి పన్ను చెల్లించిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. గ్రామాలలో అవసరమైన చోట ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను విలువ పెంచాలని, రీ అసెస్మెంట్ చేసి సరైన ఆస్తుల విలువ ప్రకారం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో వ్యాపారాల ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎక్కడైనా వ్యాపారాలు నిర్వహిస్తే సీజ్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పన్ను ముందుగా వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు ఎప్పటికప్పుడు పంచాయతీ నిధుల నుంచి చెల్లించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో అపరిశుభ్రత అధికంగా గమనిస్తున్నామని, దీన్ని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పరిశుభ్రత పట్ల శ్రద్ధ పెట్టాలని అన్నారు. రోడ్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, ప్రతి రోజు ప్రజల నుంచి చెత్త సేకరణ జరగాలని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు క్లియర్ చేయాలని అన్నారు. ఆమోదించిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల నుంచి ఫీజు వసూలు చేయాలని, దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని, ప్రజలు ప్రభుత్వం కల్పించిన 25% రీబెట్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ చేసుకోకపోతే ఇంటి నిర్మాణం అనుమతులు, ఇతరులకు అమ్మేందుకు ఆస్కారం ఉండదని, ఎల్.ఆర్.ఎస్. చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డి.పి.ఓ. శరిపుద్దీన్, డి.ఎల్.పి.ఓ. నరేష్, డి.టి.సి.పి.ఓ. అన్సర్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలను గుర్తించండి

- దాడువాయి చార్జీలను మార్కెట్ కమిటే చెల్లించాలి
- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డికి రైతు సంఘం వినతి


**వరంగల్, మహా:** రైతులు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకొస్తే అనేక రకాలుగా చార్జీలు వసూలు చేస్తున్నారని, రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలంటే బస్తాలుతూకం వేసే దడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ లు భరాయించే విధంగా ఉండాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డిని సచివాలయంలో కలిసి మెమోరాండం అందజేశారు. రైతులు కష్టపడి పంట పండించి మార్కెట్కు తీసుకొస్తే అనేక రకాలుగా రైతుల పంటలపై చార్జీలు వేయడం జరుగుతుందని ఈ తూకం ఒక్క రైతుకే అవసరం కాదని, పంటను కొనుగోలు చేసే వారికి కూడా అవసరమే కానీ రైతునుండే ఇట్టి చార్జీలు వసూలు చేయడం రైతులపైనే భారం పడుతుంది రైతులపై భారం తగ్గించాలంటే పంటను కొనుగోలు చేసేవారు కూడా సగం రూపాయలను మార్కెట్ అధికారులు ఇప్పించాలి లేదంటే మార్కెట్ కమిటీలే ఇట్టి రూపాయలను దాడువాయిలకు చెల్లించాలని మార్కెట్కు రైతులు అమ్మిన పంటపై ఆదాయం సంవత్సరానికి కోట్ల రూపాయలలో వస్తుంది ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్లకు ఆదాయం రైతుల అమ్మిన పంటపై వచ్చినప్పుడు దాడువాయులకు రైతుల వద్ద నుండి మినహాయించి మార్కెట్ కమిటీ నుంచే వీరికి ఇట్టి రూపాయలను ఇప్పించి రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నీ ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ కోరడం జరిగింది రైతులకు మార్కెట్లో కొన్ని ఖర్చులు తగ్గించడం వలన పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు సంతోషంగా వారి పంటను అమ్ముకోగలరు రైతుల పంటను ఏ ఖర్చు తీయకుండా మార్కెట్లో అమ్ముకునే విధంగా అవకాశం కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి ఇట్టి సమస్యను గుర్తించి మార్కెట్లను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ కోరుతున్నది. దాదాపు రైతులకు ఖర్చులు తగ్గి కొంచెం భారం తగ్గుతే మార్కెట్ ద్వారానే రైతులు పంటను అమ్ముకునే విధంగా చూడాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# గడప గడపకు సిపిఎం పార్టీ



**మేళ్ళచెరువు, మహా:** మేళ్లచెరువు మండలం ఎర్రగట్టు తండ లో ప్రజా సమస్యలపై పోరుబాటలో భాగంగా ఇంటింటి సర్వే చేస్తున్న సందర్భంగా ఆ గ్రామంలోని శిధిలావస్థకు చేరుకున్న మంచినీటి పంపు పరిశీలించి ఈ పంపు గత కొంతకాలంగా పనిచేయకుండా అలాగే ఉంది గ్రామపంచాయతీ అధికారులు ఇంతవరకు పట్టించుకోలేదు. ఇప్పుడున్న ఎండాకాలం మాకు ఆ బోరు ఎంతో ఆసరాగా ఉంటుంది అని గ్రామ ప్రజలు తెలియజేయడంతో సిపిఎం పార్టీ మేళ్లచెరువు మండల కార్యదర్శి వటేపు సైదులు తక్షణమే ఆ బోరు రిపేరు చేయించి ఎర్రగట్టు తండా వాసులకు నీరు అందించాలని మంచినీటి అవసరాన్ని గ్రామ ప్రజలకు తీర్చాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి టీ స్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం అశోక్, శివ, నాగ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



**వరంగల్, మహా:** హోలీ పర్వదినం సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ హోలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సహజ సిద్ధమైన రంగులతో సంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను ఆనందం తో సంతోషంగా జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

# దివ్యాంగుల ప్రయోజనాల కోసం యు.డి.ఐ.డి కార్డు

- కార్డులపై దివ్యాంగులకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మహా:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే వివిధ రకాల ప్రయోజనాలు పొందేందుకు యు.డి.ఐ.డి కార్డు ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో యుడిఐడి కార్డులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్నవాళ్లు తిరిగి యు డి ఐ డి లో దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని అన్నారు. వారికి ఆన్లైన్ నందు యు డి ఐ డి కార్డు జనరేట్ చేయబడి పోస్టులో నేరుగా వస్తుందని తెలిపారు. కొత్తగా సదరం కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు మాత్రమే యూ డి ఐ డి పోర్టల్ నందు ఆన్లైన్ దరఖాస్తు చేయాలని తెలిపారు. www.swavlambancrad.gov.in పోర్టల్ నందు దరఖాస్తు చేయాలని తెలిపారు. మొత్తం 21 రకాల అంగవైకల్యం ఉన్నవారికి కార్డు జారీ అవుతుందని అన్నారు. ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తును అధికారులు పరిశీలించి, వైద్య పరీక్షలు నిర్వహించి కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్డు పోస్టులో దరఖాస్తుదారు ఇంటికి నేరుగా వస్తుందని అన్నారు. కార్డు కోసం వ్యక్తిగతంగా ఎవరైనా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆన్లైన్ పై అవగాహన లేని వాళ్ళు మీ సేవ సెంటర్ లోనూ దరఖాస్తు సమర్పించవచ్చని సూచించారు. యూ డి ఐ డి కార్డు మంజూరు కోసం ఎవరికీ సొమ్ము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. కార్డు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే హెల్ప్ లైన్ నెంబర్ 9490881098 కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. యూ డి ఐ డి కార్డుల పట్ల దివ్యాంగ సంఘాల నాయకులు ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, డి ఆర్ డి ఓ శ్రీధర్, డీఈవో జనార్ధన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, మీసేవ సెంటర్ల నిర్వాహకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో సిసి రోడ్లు ప్రారంభం

**చింతలపాలెం, మహా:** చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన సిసి రోడ్లను గురువారం ప్రారంభించడం జరిగిందని గ్రామ ప్రజలు గతంలో రోడ్లు లేక చాలా ఇబ్బందులుకు గురి అయినామని నేటితో ఆ ఇబ్బందులు తొలగిపోనున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి తెలిపారు. గ్రామంలో ఉన్న రోడ్ల పరిస్థితులను మంత్రి ఉత్తమ్ కు తెలియజేసిన వెంటనే స్పందించి సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు వారికి అండగా ఉంటామని వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి, పీసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు బోధ లక్ష్మి చక్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిత, గ్రామ శాఖ అధ్యక్షులు గోపి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి



**ములుగు, మహా :** వేసవికాలంలో విద్యుత్ సేవలకు అంతరాయం కలుగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేపట్టాలని టీజీఎన్పీడీసీఎల్ సీఈ ప్రాజెక్ట్స్ బీకాం సింగ్ సూచించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ.. ఓవర్ లోడు సమస్యలను పరిష్కరించాలని, ఓవర్ లోడ్ విద్యుత్ లైన్లను గుర్తించి మార్చేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో త్వరగా పనులు చేపట్టి రాబోయే వేసవిలో అంతరాయం లేకుండా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా మిషన్ భగీరథ, ప్రభుత్వ ఆస్పత్రులకు, ముఖ్యమైన ప్రభుత్వ సంస్థలకు విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

- ఆధ్యాత్మిక వేడుకల్లో వెలుగొందిన మరో అంగ్కోర్ వాట్
- కొత్తూరు గుట్ట స్వామిని దర్శించుకున్న 600లమంది భక్తులు



**ములుగు, మహా :** మరో అంగ్కోర్ వాట్ గా పేరు గాంచిన ములుగు మండలం కొత్తూరు గుట్టపై వెలిసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 12న అభిషేకం నిర్వహించిన అర్చకులు గురువారం లక్ష్మీనరసింహుని కళ్యాణ తంతు నిర్వహించారు. పురోహితులు ముడుంబ రఘునందనాచార్యులు పూజాకార్యక్రమాలు నిర్వహించి కళ్యాణం జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరమనేని కిషన్ రావుతోపాటు గ్రామ పెద్దలు రవీందర్ రావు, అక్కల సంపత్, అప్పని రాంబాబు, దొమ్మటి మల్లయ్య, మేడ చిన్నస్వామి రెడ్డి, గోపు రాజ్ కుమార్, సుదర్శన్ తదితరులు కళ్యాణ తంతులో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి వీరంనేని రవీందర్ రావు రూ.లక్ష విరాళంగా అందజేశారు. కొత్తూరు తోపాటు ములుగు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సుమారు 600లమంది లక్ష్మీనరసింహుని దర్శించుకున్నట్లు ఆలయకమిటీ సభ్యులు వెల్లడించారు. కాగా, ఈనెల 14న హోమం, పూర్ణాహుతి, మొక్కులు సమర్పించుట, బండ్లు తిరుగడంతో బ్రహోత్సవాలు ముగుస్తాయని ఆలయ అధ్యక్షుడు కిషన్ రావు వెల్లడించారు. చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయండి

- అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులను నిర్వర్తించాలి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మహా:** ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**


ఈ నెల 16న ఘనపూర్ (స్టేషన్) లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, సీఎం జిల్లాకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్ళే వరకు ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరెవరికి ఏ ఏ బాధ్యతలు అప్పగించారో వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. హెలిప్యాడ్ వద్ద అగ్నిమాపక యంత్రంతో సిబ్బంది, బ్యారికేడింగ్, అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, స్టేజ్, పోడియమ్స్, ఫ్లెక్సీ, పార్కింగ్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి వసతి, మూత్రశాలలు, మజ్జిగ ప్యాకెట్ లు, అలాగే ప్రతి కంపార్ట్మెంట్ లలో ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలను అందుబాటులో ఉంచాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూడీఐడీ కార్డులపై అవగాహన కలిగి ఉండాలి

## అదనపు కలెక్టర్ సంపత్ రావు




**ములుగు, మహా :** సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూడీఐడీ (యూనిక్వ్ డిసేబులిటీ ఐడీ) అప్లికేషన్ నమోదు చేసుకోవాలని, మీసేవా కేంద్రాల నిర్వాహకులు ఈ కార్డులపై అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు సూచించారు. జిల్లాలోని 55మంది మీసేవా నిర్వాహకులతో ఈడీఎం దేవేందర్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మీసేవాలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కాకుండా అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. కొన్ని కేంద్రాల నిర్వాహకులు అదనంగా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మండలాల వారీగా ఆధార్ నమోదు కేంద్రాల పెంపుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇకనుంచి సదరం సర్టిఫికెట్ కి బదులుగా యూనిక్ డిసబిలిటీ ఐడీ కార్డుని అందిస్తామని, దీని గురించి మీసేవ నిర్వాహకులు అవగాహన పెంచుకోవాలన్నారు. దేశంలో ఎక్కడైనా ఈ కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా అప్లికేషన్ చేయాలని, త్వరలోనే డిజబులిటీ స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి స్లాట్ తేదీలను తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులకు యూడీఐడీ ఆన్లైన్ అప్లికేషన్ నమోదు గురించి ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ శిక్షణ ఇచ్చారు. ఈడీఎం దేవేందర్ మాట్లాడుతూ త్వరలోనే మీసేవలో కొత్తగా ఇన్సూరెన్స్, కొరియర్ సర్వీసులు, బ్యాంక్ ఆధారిత కస్టమర్ సర్వీస్ లను పొందుపరచనున్నామని తెలిపారు. ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేయాలని తెలిపారు. మీసేవ అంటే ఒక బ్రాండ్ అని, దానిని చెడగొట్టేలా ఎవరు వ్యవహరించకూడదని అన్నారు. ఆధార్ సెంటర్ ను తప్పకుండా గవర్నమెంట్ పరిధిలోనే నడపాలని, మీసేవ అప్లికేషన్స్ చేసేటప్పుడు తప్పులు లేకుండా చేయాలని, చిన్న చిన్న తప్పుల వలన ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగ వలసి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాంతీయ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ జగదీష్, డీపీఎం (పెన్షన్స్) రేవతి, టీజీటీఎస్ మేనేజర్ విజయ్, టీజీ ఆన్లైన్ మేనేజర్ రాకేష్, మీసేవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## టైరు పగిలి అదుపు తప్పి కారు బోల్తా

**వరంగల్, మహా:** టైరు పగిలి కారు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. ఈ ఘటన ఖానాపూర్ మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రఘుపతి, బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ ప్రాంతానికి చెందిన అక్కాచెల్లెలు ఏసిరెడ్డి యశోద(80), బోలుకొట్టు మాణిక్యమ్మ (78) తమ పిల్లలతో కలిసి మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో బంధువుల ఇంట్లో జరిగిన దశదినకర్మకు హాజరయ్యారు. కారులో తిరిగి వస్తుండగా ఖానాపురం మండలం బుధరావుపేట శివారు అయినపల్లి పెట్రోల్ బంక్ వద్దకు రాగానే టైరు పగిలి బోల్తా పడింది. ఈ ఘటనలో యశోదమ్మ, మాణిక్యమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. యశోద కుమారుడు రమేష్ కారు నడుపుతుండగా, మాణిక్యమ్మ కుమారుడు హరీష్, కూతురు అనిత కారులో ఉన్నారు. వీరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## టిఎస్బి పాస్ నిబంధనలకు తూట్లు




**హన్మకొండ, మహా:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీఎస్బి పాస్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా సాగుతున్నాయనేది బహిరంగ రహస్యంగా మారింది. జంట నగరాల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టవేయాల్సిన అధికారులే ఆ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ పరిధిలో పలువురు బడాబాబులు నిర్మిస్తున్న బడా భవనాలు, అక్రమ నిర్మాణాల వెనుక టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉన్న కొంతమంది అధికారుల సహకారం ఉందని బహిరంగంగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే హనుమకొండ నగరం నయీంనగర్ రంగు బార్ ప్రాంతంలో అనుమతులు పొందిన దానికంటే అదనపు అంతస్తులు నిర్మించినట్లు సమాచారం. సామాన్యులు అనుమతి లేకుండా చిన్న చిన్న గృహాలు నిర్మించుకుంటేనే నిబంధనల పేరుతో కూల్చివేసే టౌన్ ప్లానింగ్ అధికారులు హనుమకొండ నగరం నడిబొడ్డున నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించిన విషయం తెలిసినా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బల్దియా కమిషనర్ పర్యవేక్షణ అనంతరం, ఇన్చార్జి సిటీ ప్లానర్ తో పాటు అధికారులు అక్రమ నిర్మాణాల పట్ల తగు చర్యలు చేపట్టి చిత్తశుద్ధిని చాటుకోవాల్సిన అవసరం ఉందని నగర ప్రజలు భావిస్తున్నారు.

# ఫ్రెషర్లకు డిమాండ్
## ఐటీలో నియామకాలు డబుల్



గతకొన్ని నెలలుగా దిగ్గజ ఐటీ కంపెనీలు సైతం.. కొత్త ఉద్యోగులను నియమించుకోకపోవడం మాత్రమే కాకుండా, ఉన్న వారిని కూడా ఉద్యోగాల్లో నుంచి తీసేస్తోంది. అయితే త్వరలోనే ఐటీ రంగం పుంజుకుంటుందని.. ఉద్యోగ నియామకాలు కూడా భారీగా ఉంటాయని రిక్రూటింగ్ సంస్థ టీమ్‌లీజ్ తన నివేదికలో వెల్లడించింది. 2026 ఆర్థిక సంవత్సరంలో టెక్నాలజీ సేవల రంగంలో ఫ్రెషర్ల నియామకం దాదాపు రెట్టింపు అవుతుందని, గత సంవత్సరంతో పోలిస్తే నియామకాలు 1,50,000 కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా. టీమ్‌లీజ్ డేటా ప్రకారం, మార్చి 2025 నాటికి దాదాపు 85,000 95,000 మంది ఫ్రెషర్ల నియమాలకు జరుగుతాయి. అన్‌ఎర్త్ఇన్‌సైట్ పరిశోధన ప్రకారం.. యాక్సెంచర్, క్యాప్‌జెమిని, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ఐటీ సేవల సంస్థలు కొత్తగా 1.6 లక్షల నుంచి 1.8 లక్షల ఉద్యోగాలను కల్పించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో పెరుగుతున్న డిమాండ్ కారణంగా కొత్త ఉద్యోగాల సంఖ్య కూడా పెరుగుతుంది. 2024 ప్రారంభం నుంచి కూడా చాలా కంపెనీలు.. తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తూ వచ్చాయి. కాబట్టి కొత్త నియమాల విషయం కొంత ఆలోచించి, ప్రస్తుత టెక్నాలజీకు అవసరమైన నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగావకాశాలు ఇచ్చే అవకాశం ఉంది. ఇండియన్, మల్టీ నేషనల్ కంపెనీలు రెండూ కూడా కొత్తవారి నియామకాలను చేపట్టనున్నాయి. అయితే కొత్త నైపుణ్యాలను నేర్చుకున్న.. ఫ్రెషర్లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని టీమ్‌లీజ్ సర్వేలో వెల్లడైంది.



## స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లూ.. వీళ్లతో జాగ్రత్త!

స్టాక్ మార్కెట్లో పెట్టుబడులపై గ్యారంటీ రాబడిని అందిస్తామంటూ కొంతమంది వ్యక్తులు ఇన్వెస్టర్లను మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సాక్ట్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ (NSE నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్) తెలిపింది. కొన్ని సంస్థల పేరుతో మదుపర్లను బురిడీ కొట్టించి వారి నుంచి ట్రేడింగ్ అకౌంట్ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ వంటి వివరాలను తీసుకుంటున్నారని, ఇటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

**మోసగాళ్లు.. వారి ఫోన్‌నంబర్లు ఇవే..**

ఇటీవల తమ దృష్టికి వచ్చిన కొంత మంది మోసపూరిత వ్యక్తులు.. వారి ఫోన్ నంబర్లు, వారు పేర్కొన్న సంస్థల వివరాలను ఎన్ఎస్ఈ వెల్లడించింది.

"టీజీ లెవెల్" (TG Level) అనే సంస్థ పేరుతో మొబైల్ నంబర్ 8420583592 ద్వారా మోసగిస్తున్నారు. "వీవీఎల్" (VVL) అనే సంస్థ పేరుతో జైరామ్ భట్ బోధిస్తారని లీలా తలస్సా అనే వ్యక్తి 9662890247 నంబర్ ద్వారా మోసగిస్తున్నారు.

సుజల్ పటేల్, నవదీప్ బజ్వా అనే వ్యక్తులు "డ్యామ్ ట్రేడ్ క్యాపిటల్" (DAM Trade Capital) అనే సంస్థతో అనుబంధం ఉన్నట్లు 7054874084, 9967603975 నంబర్ల ద్వారా మోసగిస్తున్నారు.


"సుప్రీమస్ ఏంజెల్" (Supremus Angel) అనే సంస్థకు సంబంధించిన వాళ్లమంటూ జిగ్నేష్, "ఎక్సనెస్ బ్రోకర్" (Exnes Broker) అనే సంస్థ చెందిన వ్యక్తులమంటూ తేజస్ పటేల్, జగదీష్ అనే వ్యక్తులు 8780321223, 9375033033 నంబర్ల ద్వారా ఇన్వెస్టర్లను సంప్రదిస్తున్నారు. పైన పేర్కొన్న వ్యక్తులు, సంస్థలు, మొబైల్ నంబర్ల నుంచి ఫోన్ చేసి స్టాక్ మార్కెట్లో ఖచ్చితమైన రాబడులు అందిస్తామని వాగ్దానం చేసి తమ ఇన్వెస్ట్‌మెంట్ పథకాలకు సభ్యత్వాన్ని పొందాలని కోరితే స్పందించవద్దని ఎన్ఎస్ఈ సూచించింది. ఇటువంటి వాగ్దానాలు చేయటం చట్ట ప్రకారం నిషేధమని స్టాక్ ఎక్స్ఛేంజీ స్పష్టం చేసింది. తమ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వంటి ట్రేడింగ్ ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించింది. ఇలా ఎవరైనా వ్యక్తులు, సంస్థలు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ రిజిస్టర్డ్ మెంబర్‌గా పేర్కొంటే తమ వెబ్‌సైట్‌లో https://www.nseindia.com/invest/findastockbroker లింక్ ద్వారా ధ్రువీకరించుకోవచ్చని తెలిపింది.

## ధీరూభాయ్ అంబానీ సంతకం
# వృథా కాబోతోంది



చండీగఢ్‌కు చెందిన వ్యక్తి ఇల్లు శుభ్రం చేస్తుండగా 37 ఏళ్ల నాటి రూ.12 లక్షల విలువైన రిలయన్స్ షేర్ సర్టిఫికెట్లు బయటపడిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడా వ్యక్తికి వీటిని డిజిటలైజేషన్ చేసుకుందామని ప్రయత్నించగా చిక్కులు ఎదురవుతున్నాయి. దీంతో వాటిని అలాగే వదిలేయాలని నిర్ణయానికి వచ్చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. చండీగఢ్‌కు చెందిన రతన్ ధిల్లాన్ వ్యక్తి ఇల్లు శుభ్రం చేస్తుండగా 37 ఏళ్ల నాటి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) షేర్ సర్టిఫికెట్లు బయటపడ్డాయి. 1988లో ఒక్కొక్కటి రూ.10 చొప్పున వీటిని కొనుగోలు చేయగా ఈ షేర్లు స్టాక్ స్ప్లిట్స్, బోనస్ ద్వారా 960 రెట్లు పెరిగాయి. దీంతో వీటి ప్రస్తుత విలువ రూ.12 లక్షలకు చేరింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్న రతన్ ధిల్లాన్ మొదట వాటిని డిజిటలైజ్ చేసుకోవాలో సలహా కోరారు. అయితే చట్టపరమైన వారసుడి సర్టిఫికెట్, వారసత్వ ధృవీకరణ పత్రం, ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఈపీఎఫ్ఏ) క్లియరెన్స్ అవసరమయ్యే విస్తృతమైన పేపర్ వర్క్ గురించి తెలుసుకున్న తరువాత, ధిల్లాన్ ఈ ప్రయత్నాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. ధీరూభాయ్ అంబానీ సంతకాలు వృథా కాబోతున్నాయని, షేర్ల డిజిటలైజేషన్ చేయకూడదని నిర్ణయించుకున్నానని రతన్ ధిల్లాన్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. "ఈ ప్రక్రియ చాలా సుదీర్ఘమైనది చట్టపరమైన వారసుడి ధృవీకరణ పత్రాన్ని పొందడానికే 68 నెలలు పడుతుంది. ఐఈపీఎఫ్ఏ ప్రక్రియకు 23 సంవత్సరాలు పడుతుంది. అంత సమయాన్ని వెచ్చించడంలో అర్థం కనిపించడం లేదు. భారత్ తన పేపర్ వర్క్ ను క్రమబద్ధీకరించుకోవాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లను ఏమీ చేయకుండా అలాగే వదిలేస్తానని ధిల్లాన్ తెలిపారు. రతన్ ధిల్లాన్ నిర్ణయంపై మైక్రోబ్లాగింగ్ సైట్ 'ఎక్స్' (గతంలో ట్విటర్) లో స్పందనలు వెల్లువెత్తాయి. పలువురు యూజర్లు షేర్ సర్టిఫికెట్ల డిజిటలైజేషన్‌లో తమ అనుభవాలను పేర్కంటూ కామెంట్లు చేశారు.

## ఇన్ఫీలో శ్రుతి శిబూలాల్ పెట్టుబడి



**న్యూఢిల్లీ:** ఐటీ సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, మాజీ సీఈవో ఎస్‌డీ శిబూలాల్ కుమార్తె శ్రుతి కంపెనీ షేర్లను కొనుగోలు చేశారు. ఓపెన్ మార్కెట్ లావాదేవీ ద్వారా 29.84 లక్షల షేర్లను సొంతం చేసుకున్నారు. ఇందుకు శ్రుతి శిబూలాల్ దాదాపు రూ. 470 కోట్లు వెచ్చించారు. షేరుకి రూ. 1,574 సగటు ధరలో వీటిని కొనుగోలు చేశారు. ఎస్‌డీ శిబూలాల్ కుటుంబ సభ్యులలో ఒకరైన గౌరవ్ మన్‌చందా ఈ షేర్లను విక్రయించారు. కాగా.. మంగళవారం సైతం శ్రుతి శిబూలాల్ రూ. 494 కోట్ల విలువైన ఇన్ఫోసిస్ వాటాను కొనుగోలు చేయడం గమనార్హం!


# 'జీతాల తేడాలొద్దు.. ఉద్యోగులను మనుషుల్లా చూడండి'



ఉద్యోగుల మధ్య జీతాల తేడాల్లేకుండా వారిని మనుషుల్లాగా చూడాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలకు ఉద్బోధించారు. కారుణ్య పెట్టుబడిదారీ విధానాన్ని అవలంబించడం ద్వారా తక్కువ, ఎక్కువ అనే వేతన వ్యత్యాసాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని 'టై కాన్ ముంబై 2025' కార్యక్రమంలో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. ప్రతి కార్పొరేట్ ఉద్యోగి గౌరవాన్ని, హుందాతనాన్ని నిలబెట్టాల్సి ఉందని, ఇందుకోసం 'ఉద్యోగులను ప్రశంసించేటప్పుడు బహిరంగంగా, వారి లోపాలను చెప్పాల్సినప్పుడు ఏకాంతంగా చెప్పాలి. సాధ్యమైనంత వరకు సంస్థ ఫలాలను కంపెనీ ఉద్యోగులందరికీ న్యాయంగా పంచాలి' అని నారాయణమూర్తి సూచించారు. దేశంలోని వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారీ విధానాన్ని కరుణతో స్వీకరించినప్పుడే భవిష్యత్ భారత అభివృద్ధి, పేదరిక నిర్మూలన జరుగుతుందని ఆయన అన్నారు. దేశాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేందుకు భారత్ లోని యువత కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పిన మూర్తి గతంలో వారానికి 70 గంటల పనిపై చేసిన వ్యాఖ్యలపై విమర్శలు ఎదుర్కొన్నారు. టై కాన్ ముంబై 2025లో టై ముంబై మాజీ వ్యవస్థాపక అధ్యక్షుడు హరీష్ మెహతాతో మాట్లాడిన మూర్తి, ప్రస్తుత సోషలిస్టు మనస్తత్వంలో దేశం అభివృద్ధి చెందదని అభిప్రాయపడ్డారు. "పెట్టుబడిదారీ విధానం అంటే సంపదను సృష్టించడానికి ప్రజలు కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చేలా అవకాశం కల్పించడం. ప్రజలకు ఉద్యోగాలు కల్పించి తద్వారా పేదరికాన్ని తగ్గించడం. పన్నుల ద్వారా దేశ అభివృద్ధికి దోహదం చేయడం" అని మూర్తి వివరించారు.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

## మాజీ ఎమ్మెల్యే కుమారుడే..
### ఈ రూపాయి (₹) సింబల్‌ను డిజైన్ చేసింది



**ఢిల్లీ:** జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాష సూత్రం అమలుపై తమిళనాడుకేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం తారా స్థాయికి చేరింది. ప్రస్తుతం,తమిళనాడు బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. అయితే తాజాగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతుల్లో రూపాయి (₹) సింబల్‌ను (Rupee symbol row) తొలగించింది. ఆ స్థానంలో తమిళనాడులో రూ అనే అర్థం వచ్చే అక్షరాన్ని చేర్చింది. దీంతో భాషల వివాదం మరింత ముదిరినట్లైంది. ఈ క్రమంలో ఆ రూపాయి సింబల్ డిజైన్ ఎవరు తయారు చేశారు? అనే అంశంపై నెట్టింట్లో పెద్ద ఎత్తున జరుగుతోంది.

**రూపాయి సింబల్‌ను ఎవరు డిజైన్ చేశారు?**

ఇక ఆ రూపాయి డిజైన్‌ను చేసింది మరెవరోకాదు తమిళనాడు అధికార డీఎంకే మాజీ ఎమ్మెల్యే ఎన్. ధర్మలింగం కుమారుడు ఐఐటీ ప్రొఫెసర్ డీ.ఉదయ్‌కుమార్ ధర్మలింగం. తొలిసారిగా ఈ రూపాయి సింబల్ 2010లో నాటి కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ వినియోగంలోకి తెచ్చారు.

**రూపాయి డిజైన్ ఎలా చేశారంటే?**

2010 నాటి యూపీఏ ప్రభుత్వం రూపాయి డిజైన్ చేసేందుకు దేశవ్యాప్తంగా పోటీ నిర్వహించింది. అయితే, ఈ కాంటెస్ట్‌లో ఐఐటీ ముంబైలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ఉదయ కుమార్ సైతం పాల్గొన్నారు. రూపాయి సంకేతం డిజైన్ చేయడంలో దేవనాగరి, రోమన్ భాషల్ని కలుపుతూ రూపాయి డిజైన్ చేశారు. రూపాయి సింబల్ కోసం దేవనగరి భాషలోని 'ర'ను రోమన్‌లోని 'ఆర్' కలిపి రూ (₹) సింబల్‌ను తయారు చేశారు. సరిగ్గా ఐఐటీ గౌహతి డిజైన్ విభాగంలో కొత్త ఉద్యోగంలో చేరే ఒక రోజు ముందు కేంద్రం రూపాయి సింబల్ కోసం ఏర్పాటు చేసిన పోటీ విజేతల్ని ప్రకటించింది. దేశ వ్యాప్తంగా వందల కొద్ది డిజైన్లు పరిశీలించగా.. ఆ డిజైన్లు అన్నింటిల్లో ఉదయకుమార్ డిజైన్ చేసిన రూపాయి డిజైన్‌ను కేంద్రం ఎంపిక చేసింది.

**భారత కరెన్సీలో రూపాయి సింబల్**

2010 జూలై 15న,మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కరెన్సీ నోట్లపై ఉదయ కుమార్ డిజైన్ చేసిన రూపాయి సింబల్‌ను చేర్చింది. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా భారత కరెన్సీ గుర్తింపు అమాంతం పెరిగినట్లు ఆర్థిక వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయంలో తిరువణ్ణామలై సమీపంలో ఉన్న మారూరు గ్రామంలో జన్మించిన ఉదయ కుమార్ రూపాయి సింబల్‌ను ఎలా డిజైన్ చేశారో వివరించారు. ఇక, ప్రస్తుతం ఉదయ కుమార్ ఐఐటీ గౌహతి డిజైన్ విభాగం హెచ్ఓడీగా ఉన్నారు. ఐఐటీ హైదరాబాద్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) వంటి అనేక సంస్థలకు లోగోలు డిజైన్ చేశారు.

2024 LOGO






2025 LOGO





## అసెంబ్లీలో స్టార్ హీరోయిన్‌పై నోరు పారేసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే









జైపూర్ : అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నోరు పారేసుకున్నారు. రాష్ట్రంలో సెకండ్ గ్రేడ్ యాక్టర్ బాలీవుడ్ నటి మాధురి దీక్షిత్ ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి. సెకండ్ గ్రేడ్ యాక్టర్లు తప్ప మీకు ఇంకెవరి ఫొటోలు దొరకలేదా? షారుఖ్ ఖాన్ తప్ప మిగిలిన నటులంతా ఆ కోవకే చెందుతారంటూ తన నోటికి పనిచెప్పారు. ప్రస్తుతం సదరు కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. రాజస్థాన్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష కాంగ్రెస్.. రాష్ట్రంలో జరిగిన ఐఫా అవార్డ్‌ల ఫంక్షన్‌పై బీజేపీ ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారం జుల్లీ అసెంబ్లీలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి ఐఫా ఉత్సవాల్ని నిర్వహించింది. ఐఫా పేరిట దేనికి ఎంతెంత? ఖర్చు పెట్టారో లెక్కలు బయటకు తీయాలి. మీరు ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు రాష్ట్రాన్ని ప్రమోట్ చేస్తున్నట్లుగా లేదు. ఐఫాను ప్రమోట్ చేస్తునట్లుంది. ఐఫా వల్ల రాష్ట్రానికి ఏ ఒరిగింది? ఈ కార్యక్రమానికి వచ్చిన సినీ ప్రముఖులు టూరిస్ట్ ప్రాంతాల్ని సందర్శించారా? సినీ ఇండస్ట్రీ నుంచి ఐఫా కార్యక్రమానికి వచ్చిన స్టార్లు ఎవరు? నాకు తెలిసి షారుఖ్‌ఖాన్ మినహా మిగిలిన వాళ్లందరూ సెకండ్ గ్రేడ్ యాక్టర్లే. ఫస్ట్ గ్రేడ్ యాక్టర్లు ఈ కార్యక్రమానికి వచ్చినట్లు లేదే? అని వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యే టికారం జుల్లీ వ్యాఖ్యల్ని అధికార బీజేపీ ఎమ్మెల్యేలు ఖండించారు. ప్రతిస్పందనగా.. అవును మాధిరి దీక్షిత్ ఇప్పుడు సెకండ్ గ్రేడ్ యాక్టర్. నాటి దిల్, బేటా సినిమాలకు మాత్రమే ఆమె స్టార్. ఆమె ఎరా ఎప్పుడో ముగిసింది'అని తాను చేసిన వ్యాఖ్యల్ని సమర్ధించుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఇదే కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నేత షామా మొహమ్మద్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ రాజకీయ దుమారం రేపింది. షామా తన ట్వీట్‌లో రోహిత్ శర్మ ఫిట్‌గా లేడు! బరువు తగ్గాలి. భారత క్రికెట్ జట్టులో గత సారథులతో పోల్చితే ఆకట్టుకోని కెప్టెన్ అతడే' అని రాసుకొచ్చింది. ఆమె చేసిన ట్వీట్‌పై పెద్ద ఎత్తున దుమారమే చెలరేగింది. భారతీయులు రోహిత్ శర్మకు మద్దతు పలుకుతూ షామాపై విమర్శలు గుప్పించారు. ఆ విమర్శలు తట్టుకోలేక దెబ్బకు దిగొచ్చారు. దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టును విజయపథం వైపు నడిపించారంటూ రోహిత్ శర్మపై ప్రశంసల వర్షం కురిపించారు.

## బీజాపూర్: 17 మంది మావోయిస్టులు లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారు. గంగుళూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున లొంగిపోయారు. లొంగిపోయిన 17 మంది మావోయిస్టుల్లో 9 మందిపై 24 లక్షల రివార్డ్ ఉందని ఎస్పీ జితేంద్ర కుమార్ తెలిపారు. గంగుళూరు ఏరియా కమిటీ డీవీసీఎం దినేష్ మొడియం దంపతులు లొంగిపోయారు. 2025లో ఇప్పటి వరకూ 65 మంది మావోయిస్టులు లొంగిపోయారని..137 మందిని అరెస్టు చేశాం. 56 మంది వేర్వేరు చోట్ల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.

## రంగులు వేయకండని బ్రతిమాలాడు..
# అయినా చంపేశారు..!



నేషనల్ హైవే దిగ్బంధనం.. పెద్ద ఎత్తున ఆందోళన

జైపూర్: రాజస్తాన్ లో దారుణం చోటు చేసుకుంది. 25 ఏళ్ల యువకుడ్ని కొట్టి చంపేశారు రాల్వాస్ గ్రామంలో ముగ్గురు యువకులు. హోలీ పండుగ పేరుతో హన్స్ రాజ్ అనే యువకుడిపై రంగులు చల్లేందుకు ముగ్గురు యువకులు వచ్చారు. లైబ్రరీలో బుక్స్ చదువుకుంటున్న తరుణంలో ఈ అమానుష ఘటన చోటు చేసుకుంది. వారు రంగులు చల్లే క్రమంలో హన్స్ రాజ్ వద్దని వారించాడు. తనపై చల్లవద్దని, ప్రస్తుతం కాంపిటేటివ్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నానని విన్నవించాడు. అయితే రంగులు చల్లించుకోవడానికి నిరాకరిస్తావా అంటూ హన్స్ రాజ్ ను చావబాదారు సదరు యువకులు. బెల్ట్ లతో, స్టిక్స్ తో ఇష్టం వచ్చినట్లు కొట్టారు. ఆ దెబ్బలు తట్టుకోలేకపోయిన హన్స్ రాజ్.. ప్రాణాలు కోల్పోయాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని అశోక్, బబ్లూ, కలుకరణ్ గా గుర్తించారు. వీరిని వెంటనే అరెస్టు చేసినట్లు అడిషనల్ ఏఎస్పీ దినేశ్ అగర్వాల్ స్పష్టం చేశారు.

ఈ అమానుష ఘటనపై హన్స్ రాజ్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. హన్స్ రాజ్ భౌతిక కాయాన్ని తీసుకుని నేషనల్ హైవేను బ్లాక్ చేశారు. అయితే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత వారు ఆందోళన విరమించారు. హన్స్ రాజ్ కుటుంబానికి రూ. 50 లక్షల తక్షణ పరిహారం ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అయితే పోలీసుల నుంచి స్పష్టమైన హామీ వచ్చిన తర్వాత ఆ డెడ్ బాడీని నేషనల్ తొలగించి, ఆందోళన విరమించారు రాల్వాస్ గ్రామస్థులు.

# నో డూప్..

## ప్రభాస్‌కు సందీప్‌రెడ్డి వంగా కండీషన్!

యానిమల్ సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేశాడు సందీప్‌రెడ్డి వంగా(Sandeep Reddy Vanga). ప్రస్తుతం ఈ యంగ్ డైరెక్టర్ ప్రభాస్‌తో ఓ సినిమా చేయబోతున్నాడు. ఈ చిత్రానికి 'స్పిరిట్'(Spirit Movie)అనే టైటిల్ కూడా ఫిక్స్ చేశాడు. స్క్రిప్ట్ వర్క్ కూడా ఎప్పుడో పూర్తయింది. ప్రభాస్ ఎంట్రీ ఇవ్వడమే ఆలస్యం..షూటింగ్ స్టార్ అవుతుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్‌ని సరికొత్తగా చూపించబోతున్నాడట సందీప్. తొలిసారి పూర్తి స్థాయి పోలీసు అధికారిగా కనిపించబోతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందే ప్రభాస్‌కి సందీప్ కొన్ని కండీషన్స్ పెట్టినట్లు సమాచారం. షూటింగ్ కోసం నాన్‌స్టాప్‌గా 65 రోజుల కాల్షీట్లు ఇవ్వాలని, గ్యాప్ లేకుండా రావాలని ప్రభాస్(Prabhas)కి చెప్పాడట. అలాగే ఇంకో పెద్ద కండీషనే ప్రభాస్ ముందు ఉంచినట్లు తెలుస్తోంది. స్పిరిట్ సినిమా కోసం డూప్ ని వాడే ప్రసక్తే లేదని తెల్చిచెప్పాడట. ప్రతి షాట్ ప్రభాస్‌తోనే చిత్రీకరించాలని కండీషన్ పెట్టాడట. ఈ మధ్యకాలంలో స్టార్ హీరోలందరూ డూప్‌ని సెట్ చేసుకుంటున్నారు. యాక్షన్ సీన్స్‌తో పాటు చాలా సన్నివేశాలను డూప్‌తోనే కానిస్తున్నారు. కొంతమంది హీరోలు అయితే..లాంగ్ షాట్‌లు, బ్యాక్ షాటులు, క్లోజ్‌లు మినహా మిగతాదంతా డూప్‌తో ముగించాలని కండీషన్స్ పెడుతున్నారు. ప్రభాస్ గత సినిమాల్లో కూడా బాడీ డబుల్స్(డూప్) వాడారు. అయితే సందీప్ మాత్రం సినిమాలోని అన్ని షాట్స్ హీరోనే డైరెక్ట్‌గా చేయాలని కోరినట్లు తెలుస్తోంది. అలాగే ఈ సినిమా షూటింగ్‌ని జూన్ రెండు వారంలో ప్రారంభించాలనుకుంటున్నారట. నాన్ స్టాప్‌గా షూటింగ్ పూర్తి చేసి..వచ్చే సంక్రాంతికి స్పిరిట్‌ని బరిలోకి దింపాలని సందీప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.






# వాళ్లు వదిలేశారు

## కీర్తి సురేశ్ స్టార్ అయ్యింది!

కష్టపడితే కొన్నిసార్లు అదృష్టం వరిస్తుంది. మరికొన్నిసార్లు అదే మనల్ని వెతుక్కుంటూ వస్తుంది. సినిమా ఇండస్ట్రీలో ఇలాంటివి ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. ఓ హీరో చేయాల్సిన మరో హీరో చేసి హిట్ కొట్టడం, ఓ హీరోయిన్ కి రావాల్సిన అవకాశం లాస్ట్ మినిట్ లో మరో బ్యూటీకి దక్కడం లాంటివి జరుగుతూ ఉంటాయి. ఇక కీర్తి సురేశ్ అదృష్టం విషయానికొస్తే.. బాలనటిగా మలయాళంలో సినిమాలు చేసిన ఈమె.. 'నేను శైలజ' అనే తెలుగు మూవీతో హీరోయిన్ అయింది. కానీ కీర్తి కెరీర్ లో గుర్తుండిపోయే చిత్రమంటే మాత్రం 'మహానటి' అని చెప్పొచ్చు. ఏకంగా ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ కూడా వచ్చింది. అంతలా పేరు తెచ్చిన ఈ సినిమాకు తొలి ఆప్షన్ కీర్తి సురేశ్ కాదని మీకు తెలుసా? 'మహానటి' కోసం నిత్యామేనన్ సహా తదితర హీరోయిన్ల పేర్లు పరిశీలించారు. కానీ చివరకు కీర్తి సురేశ్ దగ్గరకు వచ్చింది. అందివచ్చిన అవకాశాన్ని అద్భుతంగా వినియోగించుకుంది. అలానే తమిళంలో విజయ్ తో చేసిన 'భైరవ'లో కూడా తొలుత త్రిషని అనుకున్నారు. కానీ కీర్తి సెట్ అయింది. హిట్ కొట్టేసింది. మహానటి తర్వాత చాన్నాళ్ల పాటు కీర్తి సురేశ్ కి సరైన మూవీస్ పడలేదు. దీంతో ఈమె పనైపోయిందనే కామెంట్స్ వినిపించాయి. అలాంటి టైంలో 'దసరా' సినిమా ఈమెకు కమ్ బ్యాక్ ఇచ్చింది. ఇందులో తొలుత సమంతని తీసుకోవాలని అనుకున్నారు.

# యంగ్ హీరోతో శ్రీలీల డేటింగ్.. నిజమేనా?


ప్రస్తుతం ట్రెండింగ్ హీరోయిన్లలో శ్రీలీల ఒకరు. 2023-24లో వరస తెలుగు సినిమాలు చేసిన ఈ బ్యూటీ.. కాస్త గ్యాప్ తీసుకుంది. త్వరలో 'రాబిన్ హుడ్' మూవీతో ప్రేక్షకుల్ని పలకరించనుంది. ఇది కాకుండా మరో హిందీ మూవీలోనూ నటిస్తోంది. ఇదంతా పక్కనబెడితే శ్రీలీలపై ఇప్పుడు డేటింగ్ రూమర్స్ వస్తున్నాయి. తెలుగమ్మాయి అయిన శ్రీలీల.. ఇప్పుడు తెలుగు, తమిళ, హిందీ భాషల్లో మూవీస్ చేస్తోంది. అయితే బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్ తో ఈమె డేటింగ్ లో ఉందని తెగ మాట్లాడేసుకుంటున్నారు. దీనికి కారణాలు కూడా చెబుతున్నారు. ప్రస్తుతం శ్రీలీల-కార్తిక్ ఆర్యన్.. అనురాగ్ బసు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. సరే ఈ విషయం పక్కనబెడితే కొన్నిరోజుల క్రితం కార్తిక్ ఇంట్లో ఫ్యామిలీ అంతా కలిసి పార్టీ చేసుకుంటే శ్రీలీల అక్కడ కనిపించింది. తాజాగా ఐఫా అవార్డుల వేడుకల్లో కార్తిక్ తల్లి కూడా వచ్చింది. ఎలాంటి కోడలు మీకు కావాలి అనే ప్రశ్నకు.. డాక్టర్ కోడలు అని చెప్పారు. ఈ క్రమంలోనే కార్తిక్ ఆర్యన్ తల్లి చెప్పిన కామెంట్, శ్రీలీల డాక్టర్ కోర్స్ పూర్తి చేసి ఉండటాన్ని లింక్ చేసి శ్రీలీల-కార్తిక్ ఆర్యన్ డేటింగ్ లో ఉన్నారని అనేస్తున్నారు. ఇది నిజమా అంటే చెప్పలేం. ఎందుకంటే బాలీవుడ్ ఇలాంటి గాసిప్స్ కావాలనే పుట్టిస్తారేమో గానీ ఎప్పటికప్పుడు ఏదో ఒకటి వినిపిస్తూనే ఉంటుంది. శ్రీలీలది కూడా బహుశా ఇలాంటి రూమరే అయ్యుండొచ్చేమో?



# అంబానీ ఎవరో మాకు తెలీదు..


## అయినా పెళ్లికి వచ్చాం: కిమ్ కర్దాషియన్

ప్రపంచ కుబేరుడు ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ పెళ్లికి రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు ఎందరో వచ్చారు. వారిలో హాలీవుడ్ సెన్సేషన్ కర్దాషియన్స్ సిస్టర్స్ కూడా వచ్చారు. నటి, మోడల్ కిమ్ కర్దాషియన్ తో పాటు సోదరి ఖ్లోయె కర్దాషియన్.. అనంత్ రాధిక వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో హాజరై సందడి చేశారు. తాజాగా ద కర్దాషియన్స్ ఎపిసోడ్‌లో కిమ్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ.. ఈ అంబానీలెవరో నాకు తెలియదు. కాకపోతే మాకు కామన్ ఫ్రెండ్స్ ఉన్నారు. జ్యువెలరీ డిజైనర్ లొరైన్ స్క్వార్ట్జ్ నాకు మంచి స్నేహితురాలు. తనకు అంబానీ కుటుంబంతో మంచి అనుబంధం ఉంది. ఆ



కుటుంబంలోని వారికి పలురకాల ఆభరణాలు తయారు చేసిస్తూ ఉంటుంది. తను అంబానీ పెళ్లికి వెళ్తున్నట్లు నాతో చెప్పింది. అంతేకాకుండా అంబానీ కుటుంబం.. నన్ను, నా సోదరిని ఆ పెళ్లికి ఆహ్వానించాలని అనుకుంటున్నట్లు పేర్కొంది. అది వినగానే తప్పకుండా వస్తామని చెప్పాను.తను చెప్పినట్లుగానే ఆహ్వానం అందింది. వారు పంపించిన ఇన్విటేషన్ గిఫ్ట్ బాక్స్ బరువు దాదాపు 20 కిలోలుంటుంది. అందులోనుంచి ఒకరకమైన సంగీతం కూడా వచ్చింది. అది మాకు విపరీతంగా నచ్చేసింది. అది చూశాక ఇలాంటివాటికి నో చెప్పే ప్రసక్తే లేదనుకున్నాం.. కచ్చితంగా పెళ్లికి వెళ్లాల్సిందే అని నిర్ణయించుకున్నాం అని చెప్పుకొచ్చింది. కాగా అనంత్ రాధిక 2024 జూలై 12న పెళ్లి చేసుకున్నారు.

# క్రీడా వార్తలు SPORTS NEWS



# రికార్డులు బద్దలు

## సరికొత్త చరిత్ర! ఏకంగా 11 వేల కోట్లకు పైగా..

భారత్‌లో క్రికెట్ ఓ 'మతం' లాంటిది.. వేదిక ఏదైనా టీమిండియా ఆడుతోందంటే అందరూ టీవీలకు అతుక్కుపోవాల్సిందే. ఆ వెసలుబాటు లేని వాళ్లకు డిజిటల్ మీడియా రూపంలో ప్రత్యామ్నాయం ఉండనే ఉంది. ఇక ఇటీవల జరిగిన మెగా ఐసీసీ ఈవెంట్ చాంపియన్స్ ట్రోఫీ2025(ICC Champions Trophy) జియోహాట్‌స్టార్(JioHotstar)లో ప్రత్యక్ష ప్రసారం అయిన విషయం తెలిసిందే.

### 11 వేల కోట్ల నిమిషాలకు పైగా

ఈ నేపథ్యంలో తాజాగా ఈ టోర్నమెంట్ వ్యూయర్‌షిప్‌నకు సంబంధించిన వివరాలు బయటకు వచ్చాయి. ఈ వన్డే టోర్నీకి 540.3 కోట్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇక వాచ్ టైమ్ ఏకంగా 11 వేల కోట్ల నిమిషాలకు పైగా నమోదు కావడం విశేషం. అంతేకాదు.. ఓవరాల్‌గా 6.2 కోట్ల మంది వ్యూయర్స్ ఈ మెగా ఈవెంట్‌ను వీక్షించినట్లు బ్రాడ్‌కాస్టర్ వెల్లడించింది. కాగా 2017లో చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించారు. నాటి ఫైనల్లో టీమిండియాపై గెలిచి పాకిస్తాన్ టైటిల్ సొంతం చేసుకుంది. అయితే, అప్పటి నుంచి సుదీర్ఘకాలం పాటు ఈ టోర్నీని వాయిదా వేశారు. ఈ క్రమంలో 2025లో తిరిగి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించేందుకు సిద్ధమైంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో పాకిస్తాన్(Pakistan) ఆతిథ్య హక్కులు దక్కించుకోగా.. టీమిండియా మాత్రం భద్రతా కారణాల వల్ల దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడింది. కాగా పాకిస్తాన్‌లో 1996 తర్వాత ఓ ఐసీసీ టోర్నీ జరగడం ఇదే తొలిసారి. ఇక ఫిబ్రవరి 19న పాకిస్తాన్‌లో మొదలైన ఈ వన్డే ఈవెంట్ మార్చి 9న భారత్ న్యూజిలాండ్ మధ్య దుబాయ్ వేదికగా ఫైనల్‌తో ముగిసింది.

### హిట్‌మ్యాన్ ఖాతాలో రెండో ఐసీసీ టైటిల్

ఇక ఈ టోర్నమెంట్లో రోహిత్ సేన ఆది నుంచి ఆఖరి వరకు అజేయంగా నిలిచి ట్రోఫీని ముద్దాడింది. గ్రూప్ దశలో బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్... సెమీస్‌లో ఆస్ట్రేలియాను, ఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది.తద్వారా హిట్‌మ్యాన్ ఖాతాలో రెండో ఐసీసీ టైటిల్ చేరింది. మరోవైపు.. ఈ వన్డే టోర్నీలో తొలిసారి అడుగుపెట్టిన అఫ్గనిస్తాన్ ఇంగ్లండ్ వంటి పటిష్ట జట్టును చిత్తు చేసి గెలుపు నమోదు చేయడం విశేషం. ఇక వన్డే వరల్డ్‌కప్2023 విజేత ఆసీస్‌పై రన్నరప్ టీమిండియా ప్రతీకారం తీర్చుకోవడం కూడా హైలైట్‌గా నిలిచింది. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న చాంపియన్స్ ట్రోఫీ2025ని కోట్లాది మంది వీక్షించడంలో ఆశ్చర్యమేమీ లేకపోయినా.. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 540 కోట్లకు పైగా వ్యూస్ రావడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్' 18 నెట్‌వర్క్‌లో టీవీలో ప్రసారాలు జరుగగా.. జియో హాట్‌స్టార్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం చేశారు.

### అత్యధిక వ్యూస్ ఆ మ్యాచ్‌కే

కాగా మిగతా మ్యాచ్‌లతో పోలిస్తే టీమిండియా న్యూజిలాండ్ మధ్య ఫైనల్‌కు అత్యధిక వ్యూస్ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టైటిల్ పోరుకు ఏకంగా 124.2 కోట్ల వీక్షణలు వచ్చాయి. కాగా మొత్తంగా చాంపియన్స్ ట్రోఫీకి వచ్చిన వ్యూయర్‌షిప్‌లో ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుంచి 38 శాతం మేర వ్యూస్ వచ్చినట్లు సమాచారం. ఇక వైఫై సాయంతో మ్యాచ్ వీక్షించిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర ముందు ఉంది. కాగా 16 మాధ్యమాల్లో చాంపియన్స్ ట్రోఫీని ప్రసారం చేశారు. తొమ్మిది భాషల్లో కామెంట్రీ ఇచ్చారు. ఇక ఈ మెగా టోర్నీలో గెలవడం ద్వారా భారత్ ఖాతాలో ఏడో ఐసీసీ టైటిల్ చేరింది. 1983 వన్డే వరల్డ్‌కప్, 2002లో శ్రీలంకతో కలిసి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే వరల్డ్‌కప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ, 2024 టీ20 ప్రపంచకప్, 2025 చాంపియన్స్ ట్రోఫీలను భారత్ గెలుచుకుంది. కాగా చాంపియన్స్ ట్రోఫీ2025లో గ్రూప్‌ఎ నుంచి భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్‌బి నుంచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, ఇంగ్లండ్ పాల్గొన్నాయి. దుబాయ్‌తో పాటు కరాచీ, లాహోర్, రావల్పిండి ఇందుకు వేదికలు.

# హార్దిక్ పాండ్యా కంటే అతడు ఎంతో బెటర్: పాక్ మాజీ కెప్టెన్





హార్దిక్ పాండ్యా.. భారత క్రికెట్ జట్టులో కీలక సభ్యునిగా కొనసాగుతున్నాడు. వైట్‌బాల్ ఫార్మాట్‌లో తన ఆల్‌రౌండ్ ప్రదర్శనలతో టీమిండియాకు అద్భుతమైన విజయాలను అందిస్తున్నాడు. బంతితో మ్యాజిక్, బ్యాట్‌తో విధ్వంసం చేయగల సత్తా అతడిది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ2025ను భారత్ సొంతం చేసుకోవడంలోనూ హార్ధిక్‌ది కీలక పాత్ర. బౌలింగ్, బ్యాటింగ్‌లో పాండ్యా అదరగొట్టాడు. అంతకుముందు టీ20 వరల్డ్‌కప్2024లోనూ ఈ బరోడా ఆల్‌రౌండర్ సత్తాచాటాడు. ఈ క్రమంలో పాండ్యాను పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు షోయబ్ అక్తర్, మహ్మద్ హఫీజ్ ప్రశంసించారు. పాండ్యా తను ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ అద్భుతాలు చేస్తున్నాడని వారిద్దరూ కొనియాడారు.

"హార్దిక్ పాండ్యా ఏమి.. మాల్కం మార్షల్, వాకార్ యూనిస్, జవగల్ శ్రీనాథ్, బ్రెట్ లీ కాదు. ఈ లెజెండ్స్ లాంటి స్కిల్స్ పాండ్యాకు లేవు. కానీ బంతితో మాత్రం అద్భుతాలు సృష్టిస్తున్నాడు. కొత్త బంతితో చాలా మెరుగ్గా బౌలింగ్ చేస్తున్నాడు. మిడిల్ ఓవర్లలో కూడా తన సత్తాచూపిస్తున్నాడు. హార్దిక్ అంత పెద్ద హిట్టర్ కూడా కాదు. కానీ తన టెక్నిక్‌తో భారీ షాట్లు ఆడుతున్నాడు. నిజంగా అతడిని మెచ్చుకోవాల్సిందే. 2000లో పాకిస్తాన్ జట్టులో హార్దిక్ లాంటి ఆటగాళ్లు చాలా మంది ఉండేవారు అని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్తర్ పేర్కొన్నాడు. కాగా అక్తర్ చేసిన వ్యాఖ్యలను మరో మాజీ క్రికెటర్ మహ్మద్ హఫీజ్ ఏకీభవించాడు. "అక్తర్ భాయ్ చెప్పింది అక్షరాల నిజం. అబ్దుల్ రజాక్ వంటి ఆల్‌రౌండర్ ప్రదర్శనలను చూస్తే మనకు అర్ధమవుతోంది. అతడు హార్దిక్ పాండ్యా కంటే చాలా బెటర్. అతడొక మ్యాచ్ విన్నర్. కానీ పాకిస్తాన్ క్రికెట్‌లో అతడికి సరైన గౌరవం దక్కలేదు. రజాక్‌లో కూడా స్కిల్స్ తక్కువగా ఉన్నప్పటికి.. అద్భుతమైన ప్రదర్శన చేసే వాడని" హాఫీజ్ చెప్పుకొచ్చాడు.

కాగా రజాక్.. తన కెరీర్‌లో పాకిస్తాన్ తరపున 46 టెస్టులు, 265 వన్డేలు, 32 టీ20లు ఆడాడు. ఆయా ఫార్మాట్‌లో వరుసగా 1946, 5080, 393 పరుగులు చేశాడు. వన్డేల్లో అతడి పేరిట 269 వికెట్లు ఉన్నాయి. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్ నిలవగా.. పాకిస్తాన్ మాత్రం దారుణ ప్రదర్శనతో గ్రూపు స్టేజిలోనే ఇంటిముఖం పట్టింది.

### ఐపీఎల్ నుంచి ఔట్..

# హ్యారీ బ్రూక్‌కు బీసీసీఐ షాక్..!



ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఐపీఎల్2025 నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. గత డిసెంబర్‌లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రూ.6.25 కోట్ల భారీ ధరకు ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. అయితే రాబోయే సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని.. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు బ్రూక్ తెలిపాడు. కాగా ఈ ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ ఐపీఎల్ నుంచి వైదొలగడం ఇది వరుసగా రెండో సారి. కాగా బీసీసీఐ కొత్త రూల్స్ ప్రకారం ..వేలంలో అమ్ముడుపోయిన ఆటగాడు సరైన కారణం లేకుండా ఐపీఎల్ నుంచి వైదొలిగితే రెండేళ్ల బ్యాన్ పడుతుంది. ఈ క్రమంలో అతడిపై కఠిన చర్యలకు భారత క్రికెట్ బోర్డు సిద్ధమైనట్లు తెలుస్తోంది. బ్రూక్‌పై రెండేళ్ల పాటు బీసీసీఐ నిషేధం విధించినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. ఈ సస్పెన్షన్ గురించి బీసీసీఐ ఇప్పటికే ఇంగ్లండ్ వెల్స్ క్రికెట్ బోర్డుకు తెలియజేసినట్లు భారత క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. "ఐపీఎల్ మెగా వేలానికి ముందు కొత్త రూల్స్ గురించి ప్రతీ ఆటగాడికి స్పష్టంగా తెలియజేశాము. ఈ రూల్స్ ప్రకారం.. హ్యారీ బ్రూక్‌పై రెండేళ్లపాటు నిషేదం విధించాలని భారత క్రికెట్ బోర్డు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అధికారిక సమాచారాన్ని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుతో పాటు బ్రూక్‌కు అందించాము. బోర్డు తీసుకున్న నిర్ణయాలకు ప్రతీ ఆటగాడు కట్టుబడి ఉండాలి" అని బీసీసీఐ అధికారి ఒకరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో పేర్కొన్నారు. కాగా బీసీసీఐ నిర్ణయంతో ఐపీఎల్2027 వరకు ఐపీఎల్‌లో ఆడే అవకాశం లేదు. ఇక ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com